జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 21 సెప్టెంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

# 11ఏళ్ల బాలిక ప్రాణం ఖరీదు 4 లక్షలు



వ్యవస్థ భ్రష్టు పట్టింది -డబ్బులు ఇవ్వడంతో అధికారులు నోర్లు మూతపడ్డాయి
ఇంత రాద్ధాంతం జరుగుతున్న నిచ్చహాయ స్థితిలో పోలీసులు
ధనార్జన కోసం వ్యవస్థలన్నీ నిర్వీర్యం

వివరాలు 6లో..



## 4 పార్టీలు మారిన నీవా!

# నాపై విమర్శలు చేసేది?

- ఏ హెూదాతో అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొడుతున్నావు
- చేవెళ్ల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్
- కోట్ల నిధులతో చేవెళ్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న
- నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా
- మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నంపై ఎమ్మెల్యే యాదయ్య ఫైర్

వివరాలు 11లో..

చేవెళ్ల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):ఇప్పటికే నాలుగు పార్టీలు మారిన రత్నం నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పై మండిపడ్డారు. శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలలో సిసి రోడ్లకు ఎంపీ నిధులతో సీసీ రోడ్లు ప్రారంభించడానికి నీకు ఉన్న హెూదా ఏమిటని ప్రశ్నించారు. అవును నేను పైరవికారుడినే అభివృద్ధి కోసమే చేవెళ్ల ప్రాంత కోసం నిధులకు పైరవీ చేశానన్నారు. కానీ నీలాగా ఫామ్ హౌస్ లో పైసల కోసం పైరవీలు చేయలేదని స్పష్టం చేశారు. ఎదుటివారి గురించి మాట్లాడే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని రత్నంకు సూచించారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని దమ్ముంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. జడ్పీ చైర్ పర్సన్ నుంచి ఇప్పటివరకు నీవు ఏమేమీ చేశావో అన్ని నాకు తెలుసని అన్నారు. ఇప్పటికే నాలుగు పార్టీలు మారిన రత్నం నాపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. చేవెళ్ల

# విద్యార్థులు సమాజం గుర్తించేలా ఎదగాలి

- సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ
- సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మానవత విలువలపై సదస్సు



# సమాచార హక్కు చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలి

- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి

వివరాలు 14లో..



# సిఎంఆర్ పాఠశాలలో కన్నుల పండుగగా బతుకమ్మ సంబరాలు....

వివరాలు 3లో..



## దివ్యాంగ విద్యార్థులతో బిజెపి నాయకులు బతుకమ్మ సంబరాలు...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినిపల్లి119వ డివిజన్ హస్మత్ పేట లైన్ స్టోన్ కాలనీలో అభ్యుదయ శ్రవణ దివ్యాంగుల విద్యార్థుల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు ఈ బతుకమ్మ సంబరాలలో ఓల్డ్ బోయినపల్లి119డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మమేకమై బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తు నిర్వహించుకునే ఈ బతుకమ్మ పండుగ విశిష్టత ఏంతో చారిత్రాత్మకమైందని అన్నారు.దేశ విదేశాలలో సైతం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా ఈ బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాయి,వినోద్ కుమార్, హర్షిత్ సింగ్,రమేష్ పాఠశాల సిబ్బంది యాజమాన్యం,సంఘ సేవకులు జి వి రమణి,లీలా ప్రకాష్,రాణి రుద్రమ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు ఎమ్మార్పీఎస్ వినతి



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**పెన్షన్ దారుల పెన్షన్లు పెంచే విధంగా చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పెన్షన్ దారులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కు కంటోన్మెంట్ విహెచ్పిఎస్,సిహెచ్ పిఎస్,ఎంఆర్పిఎస్ నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గం విహెచ్పిఎస్, సిహెచ్ పిఎస్,ఎంఆర్పిఎస్ నాయకులు ఎమ్మెల్యేకు నేటి కాలంలో పెన్షన్ దారులు పడుతున్న బాధలను వివరించారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వివిధ రకాల పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఆదుకోవాలని,పెన్షన్ దారులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు తెలిపారు.వికలాంగులకు 6వేలు,వృద్దులు,వితంతువులు, ఒంటరి మహిళలు,నేత,గీత,బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలు పెంచి,పూర్తి కండరాల క్షీణత వారికి15వేలు ఇవ్వాలని,అంతేకాకుండా దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జి ఇటికే శ్రీకిషన్ మాదిగ,విహెచ్పిఎస్ కంటోన్మెంట్ ఇంచార్జి దొబ్బ శ్రీనివాస్,ఎం ఆర్ పి ఎస్ కంటోన్మెంట్ మహిళా ఇంచార్జి రేఖ,విశ్వనాధ్ మాదిగ,కంటోన్మెంట్ కో ఇంచార్జి మంద మధుకర్ మాదిగ,మధు మాదిగ,ప్రవీణ్ మాదిగ,మక్కాల అశోక్,బాబ ేందర్,జి రాజు,కెపి సంతోష్,డి రఘు,ఎం సంజువా,రాజు,సువర్ణ,భానుమతి,కెఆర్ దయానంద్,శ్రీకాంత్ ఇతర అనుబంధాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించిన మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు. సినీటౌన్ రోడ్ నుండి జేపీ నగర్ రోడ్ వరకు విస్తృతంగా చర్యలు చేపట్టి, ఫుట్‌పాత్‌లను స్వేచ్ఛగా చేసి వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ ట్రాఫిక్ మియాపూర్ ప్రశాంత్ మాట్లాడుతూ... ప్రజల సౌకర్యార్థం,ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేలా ఆక్రమణలను తొలగించాం. వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు కొనసాగుతాయి.పౌరులు సహకరించాలి అని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.




# న్యాయవాదుల సేవ సమాజానికి ఆధారం

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్,సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)** న్యాయవాదుల సేవ సమాజానికి ఎంతో ఆధారం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. 16వ అదనపు జిల్లా కోర్టు, ఫోక్సో స్పెషల్ ట్రాక్ కోర్టుకు న్యాయవాదులు చంద్రశేఖర్ రెడ్డి, సబియా సుల్తానా లు డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ద్వారా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమించబడ్డ చంద్రశేఖర్ రెడ్డి, సబియా సుల్తానా లను ఎమ్మెల్యే శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా న్యాయవృత్తిలో కొనసాగుతున్న ఇద్దరు న్యాయవాదులకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూట ర్ పోస్టులు రావడం సంతోషకరమని అన్నారు. బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని



పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పలువురు న్యాయవాదులు శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, అగనూరు బస్వం, సీనియర్ న్యాయవాదులు రఘునాథ్ శర్మ, మంగు మోహన్ రావు, ఇప్పలపల్లి ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూరు హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రాంతంలో ప్రకృతిని దైవంగా భావించి పూజించే సంస్కృతి ఉంది.దసరా పండుగకు ముందు మహాలయ అమావాస్య నాటి నుండి దసరా పండుగ వరకు 9 రోజులపాటు వివిధ రూపాల్లో గౌరీదేవిని భక్తిశ్రద్ధలతో వివిధ రకాల పువ్వులను పేర్చి కొలిచే సాంప్రదాయం ఉంది.ఈ క్రమంలో మహాలయ అమావాస్య ను పురస్కరించుకొని అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు లో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలు రకాల పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి స్కూల్ ప్రాంగణంలో స్కూల్ మహిళా ఉపాధ్యాయులు,స్కూల్ విద్యార్థినిలతో కలసి బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యం చేస్తూ బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.బతుకమ్మ వేడుకల్లో మేము సైతం అంటూ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తవిటి రాజేశ్వరి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమదైన శైలిలో స్టెప్పులు వేసి విద్యార్థినీ విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్, మురలీకృష్ణ, అరుణ సురేఖ, భాగ్యమ్మ, శ్రీదేవి,శిరీష, రమాదేవి, అటెండర్ అన్వర్ బాయ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నష్టపోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..



### - సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్..

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఎమ్మెల్యే అధ్యక్షతన శనివారం వేస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి బి ఆర్ ఎస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాంగోపాల్ పేట డివిజన్ లోని కాచిబౌలి,నల్లగుట్ట,జూలమ్మ టెంపుల్ తదితర ప్రాంతాల్లో ఇండ్లలోకి వర్షపు నీరు చేరి సామాగ్రి తడిసిపోయి తీవ్రంగా నష్టపోయిన వారికి అండగా నిలవనున్నట్లు తెలిపారు.ఈ నెల 21న ఉదయం 9గంటల నుండి ఆయా ప్రాంతాలలో1500బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బియ్యం,పప్పు,నూనె తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశారు.బాధిత కుటుంబాలకు సరుకుల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్ లు,మాజీ కార్పొరేటర్ లు,డివిజన్ అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు, నాయకులు పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి,కుర్మ హేమలత,టి మహేశ్వరి,మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,అత్తిలి అరుణ గౌడ్,అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,కొలన్ బాల్ రెడ్డి,ఆకుల హరికృష్ణ,హన్మంతరావు,వెంకటేషన్ రాజు,శ్రీనివాస్ గౌడ్,నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్,లక్ష్మీపతి,ప్రవీణ్ రెడ్డి,ఏసూరి మహేష్,శ్రీహరి, నాగులు,సురేష్ గౌడ్,కిషోర్,ఖలీల్,అశోక్ యాదవ్,పీయూష్ గుప్తా,కట్టా బలరాం,శేఖర్,గోపిలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

**24న పీపుల్స్ ప్లాజాలో బతుకమ్మ సంబరాలు.**

ఈనెల 24న పీపుల్స్ ప్లాజాలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ ల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.శనివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా నేతలతో కలిసి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రకృతిని పూజించే పండుగ,మహిళలు జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు.అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ,మాజీ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్, సుశీలారెడ్డి,సుమిత్రానంద్,శ్రీదేవి,రజితా రెడ్డి,నిర్మల తదితరులు ఎమ్మెల్యేతో ప్రత్యేకంగా సమావేశమై బతుకమ్మ ఏర్పాట్లపై చర్చించారు.



# సిఎంఆర్ పాఠశాలలో కన్నుల పండుగగా బతుకమ్మ సంబరాలు....



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** దసరా బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు,పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం13రోజులు దసరా సెలవులు ప్రకటించింది.ఈ సందర్భంగా శనివారం కళాశాలలకు,పాఠశాలలకు చివరిరోజు కావడంతో బోయినపల్లిలోని సిఎంఆర్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఎంఆర్ విద్యాలయాల ఛైర్మెన్ సిహెచ్ గోపాల్ రెడ్డి,పాటశాల డైరెక్టర్ ఎస్ కె రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై,బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్బంగా చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.విద్యార్థులు తెలుగు వారి సంప్రదాయ వస్త్రాలను అలంకరించుకుని బతుకమ్మలను నెత్తిన ఎత్తుకుని పాఠశాల ప్రాంగణానికి తీసుకు రావడంతో పాటశాల చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.తీరొక్క రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి,విద్యార్థులు తీసుకువచ్చిన బతుకమ్మలను ఒకేచోటుకు చేర్చి పూజలు చేశారు.అనంతరు బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు .అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన కొలను,నీటి తొట్లలో నిమజ్జనం చేశారు.వారు తీసుకొచ్చిన బతుకమ్మ ప్రసాదాలు,వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు,అనంతరం బాలబాలికలు చేసిన దాండియా నృత్యాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.



# భారీ లారీ ట్రక్కు ఢీకొని మృతి...



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి కోకాపేట వైపు వెళుతున్న సౌత్ సెంట్రల్ రైల్వేకు చెందిన18టైర్లు కలిగిన భారీ లారీ ట్రక్కు(టిజి12టి 4042)నుండి వెలువడిన 2క్రేన్ కన్వర్ లు ఢీకొని 65సంవత్సరాల గుర్తుతెలియని వృద్ధుడు శనివారం మృతి చెందాడని బోయినపల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బోయిన్‌పల్లి ఎక్స్ రోడ్ దాటి బాలానగర్ వైపు వెళుతున్న టస్కర్ వాహనం 3ఇనుప మెటీరియల్ క్రేన్ కన్వర్‌లో సమీపంలోని అజామ్ హొటల్‌కు చేరుకుంటుండగా 2క్రేన్ కన్వర్‌లు టస్కర్ నుండి రోడ్డుపై పడిపోయాయి,అవి గుర్తు తెలియని వ్యక్తికి నుదుట,మెడపై తగిలి తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావం అయిందని,వెంటనే గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం బాలానగర్‌లోని బిబిఆర్ ఆసుపత్రికి తరలించారు.ఆ వ్యక్తిని పరీక్షించిన బిబిఆర్ ఆసుపత్రి వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వ్యక్తిని గాంధీ ఆసుపత్రిలో పరీక్షించిన రైతులు అతను మరణించినట్లు ప్రకటించారు.మృతదేహాన్ని గుర్తించడానికి గాంధీ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్సై తెలిపారు.

# మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి కృషి...

## - 5కోట్ల నిధుల మంజూరుకై ప్రతిపాదనలు.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని ఆయా డివిజన్ లలో గల పలు కాలనీలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు.ఓల్డ్ బోయినపల్లి119వ డివిజన్ లోని శ్రీ సాయి సాగర్ ఎంక్లేవ్ లో శనివారం స్థానిక119డివిజన్ సీనియర్ నాయకులు ఏనుగు తిరుపతి తో కలిసి ఆయన పర్యటించారు.ఈ సందర్బంగా స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యలు,వర్షం నీళ్ల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.వెంటనే ఎంపి స్థానిక ఈఈ గోవర్ధన్ గౌడ్,జోనల్ కమిషనర్,జి హెచ్ ఎం సి ఎలక్ట్రికల్ డిఈ స్వప్న,ఎలక్ట్రిసిటీ డిఈ గోపాల్ రావు,కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్ లతో మాట్లాడి స్థానికంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.డివిజన్ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని,సమస్యలు ఉన్నాయని ఎప్పుడు పిలిచినా తాను ఆ సమస్యలు పరిష్కరించేందుకు స్వయంగా హాజరవుతానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మానస సరోవర్ కాలనీ నుండి సుమారు రెండు గంటల పాటు ఎంపి ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర నిర్వహించారు.అదేవిదంగా వాటర్ వర్క్స్ జిఎం హరీష్ శంకర్ ద్వారా గౌరీ నగర్ లో 20లక్షలు ఎంపి నిధులు మంజూరు చేయించారు.బిజెపి సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ యాదవ్,నాయకులు మాణిక్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,శేఖర్,హర్జీత్ సింగ్,అజయ్,కపిల్,కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు భార్గవ్ మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా గంజాయి పట్టివేత

**శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులకు తనిఖీలు**


**దుబాయ్ నుండి వచ్చిన మహిళా ప్రయాణికురాలు అరెస్ట్**

**నిందితురాలి నుండి 12 కోట్ల విలువ చేసే 12 కిలోల (హైడ్రోపోనిక్) గంజాయి సీజ్**

**కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న డిఆర్ఐ అధికారులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని పక్క సమాచారంతో డిఆర్ఐ అధికారులు తనిఖీ చేసి 12 కోట్ల విలువ చేసే 12 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చేసుకుంది. డిఆర్ఏ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహిస్తుండగా దుబాయ్ నుండి వస్తున్న ప్రయాణికులపై అనుమానం వచ్చి డిఆర్ఐ అధికారులు ఓ ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకొని మహిళ బ్యాగులు తనిఖీలు చేయక ఒక లగేజీ బ్యాగులు 6 కిలోల హైడ్రోపో నిక్ గంజాయి ఉన్నట్లు డిఆర్ఐ అధికారులు గుర్తించారు. మరో బ్యాగులో కూడా 6 కిలోల హైబ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 12 కోట్ల విలువచేసే 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకొని మహిళ ప్రయాణికురాలుపై ఎన్డిపిసి చట్టం 1985 నిబంధనల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.,



# విజయ గ్రాండ్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు 2025 ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు మండల విద్యాశాఖ అధికారి జగదీశ్వర్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులే అన్నారు. అందుకే మనం మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అని నిత్యం స్మరించుకుంటాం.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర అంటే ప్రతి మనిషికి తల్లిదండ్రుల తర్వాత గురువులే ప్రధానం, తల్లిదండ్రులు జన్మనిస్తే ఈ ప్రపంచంలో జీవన విధానాన్ని ఎలా కొనసాగించాలో దిక్సూచి చేసేది గురువులు అనే, అందుకే వారి గొప్పదనాన్ని గుర్తిస్తూ గురుపూజోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోఎస్.శేఖర్ రెడ్డి, బి స్మార్ట్ రాష్ట్ర అధ్యక్షులు జగ్గు.మల్లారెడ్డి,బి స్మార్ట్ రాష్ట్ర సెక్రెటరీ జె.శ్రీనివాసరావు,బి స్మార్ట్ రాష్ట్ర ట్రెజరర్ జి. నారాయణరెడ్డి, బి స్మార్ట్ జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ గౌడ్, బి స్మార్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మేనేంద్రరావు, చైర్మన్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి, అధ్యక్షుడు శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ వై వెంకటేశ్వర రెడ్డి, ట్రెజర్ జి.అరవింద బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ దారుల పోరాటానికి సహకరించాలి

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**
పింఛన్ దారుల పింఛన్ ల పెంపుకై ప్రభుత్వంతో పోరాడుతున్న తమకు మద్దతు తెలుపాలని విహెచ్పిఎస్,సిహెచ్ పిఎస్,ఎంఆర్పిఎస్ నాయకులుకోరారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు ఓల్డ్ బోయినపల్లి119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కు నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు.వికలాంగులకు 6వేలు,వృద్దులు, వితంతువులు,ఒంటరి మహిళలు,నేత,గీత,బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలు ,పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15వేలుఇవ్వాలని,అదేవిదంగా దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ఇవ్వాలని వారు కోరారు.ఎమ్మార్పీఎస్ కూకట్ పల్లి సీనియర్ నాయకులు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి మంద మధుకర్ మాదిగ,ఉపాధ్యక్షులు బ్యాగరి నరసింహ,వి హెచ్ పి ఎస్ నాయకులు భూమయ్య,రాజు,ఎస్సి సెల్ డివిజన్ ప్రెసిడెంట్ బుర్ర యాదగిరి,రిటైల్ మార్కెట్ ప్రెసిడెంట్ మక్కల అశోక్,నాయకులు శ్రీనివాస్,నరేష్,రాజు,కార్తిక్,నాని తదితరులు పాల్గొన్నారు.



## 22 నుంచి ఉజ్జయినీ మహాకాళి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఈ నెల 22వ తేదీ నుంచి దేవీశరన్నవ రాత్రి మహోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించనున్నామని దేవాదాయ శాఖ సహాయ కమీషనర్, ఆలయ కార్యనివహణాధికారి, గుత్త మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలయ అనువంశిక ధర్మకర్త సురిటి రామేశ్వర్ ముదిరాజ్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు అమ్మవారు ఒక్కో ఆలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తారని ప్రతి రోజు ఉదయం 9.30 గంటలకు ఆలంకార దర్శనం ఉంటుందని చెప్పారు. 22వ తేదీ బాలత్రిపుర సుందరీ దేవి. 23వ తేదీ గాయత్రి దేవి. 24వ తేదీ రాజరాజేశ్వరీ దేవి, 25వ తేదీ అన్నపూర్ణా దేవి. 26వ తేదీ గజలక్ష్మి దేవి, 27వ తేదీ భవానీ దేవి, 28వ తేదీ శ్రీ చండీదేవి. 29వ తేదీ సరస్వతిదేవి. 30వ తేదీ దుర్గాదేవి. అక్టోబర్ 1వ తేదీ మహిషాసురమర్దిని దేవి, 2వ తేదీ మహాకాళి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని చెప్పారు. ప్రతి రోజు అభిషేకాలు, కుంకుమార్చన, చండీహోమం తదితర పూజలు జరుగుతాయని తెలిపారు. 30వ తేదీన దేవాలయ ప్రాంతంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తామని వివరించారు. ప్రతి రోజు సాయంత్రం 6గంటల నుంచి దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఈఓ తెలిపారు.

**దేవాలయం ముస్తాబు....**

దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. అమ్మవారి గర్భగుడితో పాటు దేవాలయం మొత్తం పువ్వులతో ఆలంకరణ, సుభాష్ రోడ్తో పాటు దేవాలయ పరిసర ప్రాంతాలు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు, ప్రసాదాలు, మంచినీళ్లు పంపిణీ చేస్తామన్నారు.

## ముగ్గురు యువకులను ఢీ కొట్టిన రైలు...

### సంఘటన స్థలంలో ఇద్దరు మృతి... మరొకరికి తీవ్ర గాయాలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా శనివారం ఉదయం ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ సమీపంలో తెల్లవారుజామున ఈ ధారుణ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతులు కారా?నా,మచ్చ బొల్లారం నివాసులుగా రైల్వే పోలీసులు గుర్తించారు. ఈ ముగ్గురు స్నేహితులు ఉదయాన్నే రైలు పట్టాలు దాటుతుండగా ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు రైల్వే పోలీసులు తెలిపారు .మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. యువకుల మృతితో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతులు కారా?నకు చెందిన కార్తీక్(19),వెస్ట్ మారేడు పల్లికి చెందిన మల్లికార్జున్ (20)లు అని,మృతి చెందిన ఈ ఇద్దరు కూలీలుగా పని చేస్తున్నారని,అదేవిదంగా బొల్లారంలో ఫిషర్ మెన్ గా వృత్తి నిర్వహిస్తున్న శివానంద్ (35)తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని రైల్వే పోలీసులు తెలిపారు.

# జూబ్లీహిల్స్ లో భారాస విజయం ఖాయం రవీందర్ యాదవ్

**బంపర్ మెజార్టీతో గెలవబోతుంది**
**కాంగ్రెస్ పార్టీకి ఘోర ఓటమి తప్పదు**
**కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు**
**శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక తధ్యం**
**జూబ్లీహిల్స్ గెలుపుతో శేరిలింగంపల్లిలోనూ గెలుస్తాం**
**భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడి**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడించారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారాస బంపర్ మెజార్టీతో విజయం సాధించబోతున్నట్లుగా ధీమా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారాస నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్.. కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ నుంచి ప్రజలు ఓటమి రుచి చూపిస్తారని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. సామాన్యులు కాంగ్రెస్ సర్కార్ లో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఆ ప్రభావం ఈ ఉప ఎన్నికల్లో కనిపించబోతుందన్నారు. అంతే కాదు కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ చేసిన మార్పు మాయ నుంచి ప్రజలు బయటపడ్డారని స్పష్టం చేశారు. వాస్తవాలను ప్రజలు గమనించారని, మోసాలతో ప్రజలను మభ్యపెట్టలేరని రవీందర్ యాదవ్ తెలిపారు.

**కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధే మా పార్టీని గెలిపిస్తుంది -రవీందర్ యాదవ్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనంతరం శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక రానున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. జూబ్లీహిల్స్ విజయంతో భారాస శేరిలింగంపల్లిలోనూ అదే ఊపును కొనసాగిస్తుందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ప్రజలు తిరస్కరిస్తున్నారని, వారిని చిత్తు చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం ఉన్నారన్నారు. శేరిలింగంపల్లిలో భారాస చాలా బలంగా ఉందన్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోలేదన్నారు. శేరిలింగంపల్లిలో అభివృద్ధికి నాటి భారాస సర్కార్, అప్పటి సీఎం కేసీఆర్ అత్యధిక నిధులను కేటాయించారని గుర్తు చేశారు. కేటీఆర్ అహర్నిషలు కష్టపడి నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న శేరిలింగంపల్లిలోనూ కేటీఆర్ ఆధ్వర్యంలో గెలవబోతున్నట్లుగా భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# శంషాబాద్ లో చోరీ కేసును చేదించిన ఆర్జీఐఏ పోలీసులు

**- ముగ్గురు నిందితులు అరెస్ట్**
**- 17 తులాల బంగారు ఆభరణాలు, 50 తులాల వెండి,3 బైకులు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం**
**- చోరీ కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసులకు రివార్డులు అందజేసిన ఏసిపి శ్రీకాంత్ గౌడ్**








**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** గత పది రోజుల క్రితం శంషాబాద్ లో ఓ ఇంట్లో జరిగిన చోరీ కేసులు ఛేదించిన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులు, క్రైమ్ పోలీసులు. శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9వ తేదీన ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాల్లగూడ రాఘవేంద్ర కాలనీలో వీరేంద్ర సింగ్ ప్రతాప్ ఇంట్లో లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు వెండి ఆభరణాలు చోరీ అయ్యాయని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా శుక్రవారం ఆర్బీనగర్లో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురిపై అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని విచారించగా రాల్లగూడలో ఇంట్లో జరిగిన కేసులు తామే చేశామని ఒప్పుకున్నట్లు తెలిపారు ముగ్గురు నిందితులు నాగర్ కర్నూల్ జిల్లా చెందిన గుండ్ల శివప్రసాద్, దొంగట్ల లోకేష్, మండలి మనోహర్ లను అరెస్టు చేసి పూర్తి స్థాయిలో విచారించి వారి వద్ద నుండి 17 తులాల బంగారు ఆభరణాలు, 50 తులాల వెండి ఆభరణాలు, మూడు బైకులు, రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ నిందితులపై ఆర్జీఐఏ, తాండూర్, కెపిహెచ్బి పోలీస్స్టేషన్లో ఐదు కేసులు ఉన్నాయన్నారు. మీరు జలసాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఆర్జీఐఏ సీఐ బాలరాజు, క్రైమ్ డిఐ పవన్ కుమార్,డిఎస్సై కిషన్ జి, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కానిస్టేబుల్ జావిద్, సిద్దేశ్వర్, వెంకటరెడ్డి, కవిత లకు ఎసిపి శ్రీకాంత్ గౌడ్ రివార్డులను అందజేశారు.

## కళ్ళం అంజిరెడ్డి విద్యాలయములో ఘనంగా బతుకమ్మ పండుగ

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** కళ్ళ అంజిరెడ్డి విద్యాలయ శనివారం పాఠశాలలో జరుపుకుంటున్న బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే గొప్ప వేడుక బతుకమ్మ అంటే జీవం ఉండాలి అని అర్థం పూలతో అలంకరించి భగవంతుని ఆదరించే ఈ పండుగలో ప్రకృతిని పూలను ఆడపిల్లల ఆనందాన్ని మనం చూడగలుగుతున్నాం, బతుకమ్మ పండుగ జరుపుకోవడం వల్ల విద్యార్థులు మన ఆచార సాంస్కృతి సాంప్రదాయాలను నేర్చుకోవాలి, ప్రిన్సిపల్ విజయలక్ష్మి మేడం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వాహిని,హెచ్ఎం నవీన్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సవంలో తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**చేవెళ్ల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):** పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తూ వారికి సీఎం సహాయనిధి భరోసా కల్పిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల నవాబ్ పేట్ శంకర్పల్లి షాబాద్, మొయినాబాద్ మండలాలకు చెందిన 145 మంది లబ్ధిదారులకు 65,67,000 రూపాయల విలువగల సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయపడుతుందని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుంది అన్నారు. రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, గుండాల రాములు, మాజీ సర్పంచ్ దవల్గారి గోపాల్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, కందాడ నాగిరెడ్డి, జంగీర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్ మల్లేష్ నరేందర్, నరేందర్ గౌడ్, రవీందర్, శేఖర్ రెడ్డి, నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాణిక్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలను అరికట్టేందుకే కర్టెన్ సర్చ్- రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్

**అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసల్ నగర్ లో**
**300 మంది పోలీసులతో కార్డెన్ సర్చ్**
**55 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు, 2 బెల్ట్ షాపులు సీజ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** నేరాలను అరికట్టేందుకే కర్టెన్ సర్చ్ చేస్తున్నట్లు రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజామున రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్, ఇంద్రనగర్ ప్రాంతాలలో 300 మంది పోలీస్ సిబ్బందితో 12 సెర్చ్ టీం లతో పాటు ఐదు ప్రధాన ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సర్చ్ లో 55 ద్విచక్ర వాహనాలు అందులో సరైన పత్రాలు లేని పదాలు వాహనాలు నంబర్ ప్లేట్స్ లేకుండా నడుస్తున్న 35 వాహనాలు సరైన పత్రాలు లేని ఆరు ఆటోలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 9 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెండు బెల్ట్ షాపులను కూడా సీజ్ చేశామన్నారు. రెండు హుక్కా సెంట్రల్ గ్యాస్ రిప్లింగ్ సెంటర్లపై దాడులు చేశారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను పరిశీలించి ట్రాఫిక్ చలాన్లు కట్టకుండా తిరుగుతున్న వాహనాలను ఆపి చాలాన్లు కట్టించారు. 475 మంది వ్యక్తుల ఆధార్ కార్డులను పరిశీలించగా అందులో 27 మంది పక్క రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆరు మంది రౌడీ షీట్ లైన్లోకి వెళ్లి సత్ప్రవర్తనలతో మెలగాలని నేరస్తులకు సూచించారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించినట్లు తెలిపారు. గంజాయి డ్రగ్స్ సరఫరా వంటివి దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి, లేదా నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఈ కార్డెన్ సర్చ్ లో రాజేంద్రనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కేఎస్ రావు, ఎసిపి శ్రీనివాస్, సిఐలు నాగేశ్వరరావు, క్యాస్ట్రో రెడ్డి, నరేందర్, డిఐలు, ఎస్సైలు, ఏ ఎస్సైలు, పోలీసు తదితరు పాల్గొన్నారు.



# డిమాండ్ మ్యాచ్ టెక్నాలజీని పరిచయం చేసిన ఎల్గి ఎక్విప్‌మెంట్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** : ప్రపంచంలో అగ్రగామి ఎయిర్ కంప్రెసర్ తయారీదారుల్లో ఒకటైన ఎల్జి ఎక్విప్‌మెంట్స్ సరికొత్త టెక్నాలజీతో 'డిమాండ్ మ్యాచ్' సిస్టమ్ ను పరిచయం చేసినట్లు ఎల్గి ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ ఎండీ డా.జైరామ్ వరదరాజ్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది ఒక బ్రేక్‌త్రూ ఇన్నోవేషన్ అన్నారు. ఇది ఫిక్స్డ్ స్పీడ్ కంప్రెసర్స్ ఫ్లక్షుయేషన్ డిమాండ్ కింద ఎలా పని చేస్తాయో మార్చేస్తుందని తెలిపారు. ఈ ఇంటెలిజెంట్ టెక్నాలజీ కంప్రెసర్ లోని ఎయిర్‌ఫ్లో ని స్మార్ట్‌గా రీసర్క్యులేషన్ చేయడం ద్వారా కం ప్రెసర్ డెలివరీని రియల్ టైమ్ ప్లాంట్ రిక్వైర్మెంట్స్ కి తగ్గించి, డెలివరీ ఎల్లప్పుడూ డిమాండ్ కి సమానం అయ్యేలా చేస్తుందన్నారు.




# సి ఏం ఆర్ పాటశాలలో ఘనంగా బతుకమ్మ దసరా నవరాత్రి వేడుకలు

**విద్యార్థుల తో కలిసి బతుకమ్మ ఆడుతున్న సి ఏం ఆర్ విద్యాలయాల చైర్మెన్ సి .హెచ్ గోపాల్ రెడ్డి పాటశాల డైరెక్టర్ ఎస్ కె రెడ్డి ..**
**- బతుకమ్మ సంబురాలలో పాల్గున్న విద్యార్థులు ఉపాధ్యాయులు ..**
**- బతుకమ్మలను పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు ..**





**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .సెప్టెంబర్.20 ( ప్రజా జ్యోతి ).** దసరా బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ,ప్రైవేటు పాటశాలల కు దసరా సేవలను ప్రకటించారు ఈ క్రమం లో పాటశాలల కు చివరి శనివారం బోయినపల్లి లోని సి ఏం ఆర్ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ దసరా సంబరాలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పలుగున్న సి ఏం ఆర్ విద్యాలయాల చైర్మెన్ సి .హెచ్. గోపాల్ రెడ్డి , పాటశాల డైరెక్టర్ ఎస్ కె రెడ్డి, తో కలిసి వేడుకలు ప్రారంభించారు చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఉదయం విద్యార్థులు తెలుగు వారి సంప్రదాయ వస్త్రాలను అలంకరించుకుని బతుకమ్మలను నెత్తిన ఎత్తుకుని పాటశాల ప్రాంగణానికి తీసుకు రావడం తో పాటశాల చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పండుగ వాతావరణము నెలకొన్నది . రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి , విద్యార్థులు తీసుకువచ్చిన బతుకమ్మలను ఒకోచోట పెట్టి పూజ లు చేశారు. అనంతరము బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. విద్యార్థులు , ఉపాధ్యాయులు అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ సంబురాలు చేసుకున్నారు. చిన్నారు లు సైతం బతుకమ్మలను అందంగా పేర్చి పూ జలు చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన కొలనులో, నీటి తొట్లలో నిమజ్జనం చేశారు. ఈ క్రమం లో వారు తెచ్చుకున్న బతుకమ్మ ప్రసా దాలను వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు , అనంతరం బాలబాలికలు చేసిన దాండియా నృత్యాలు అందరిని విశేషంగా ఆకర్షించాయి ఈ నేపథ్యం లో ఒకరి ఒకరు దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు కార్యక్రమం లో పాట శాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు , సిబంది పాల్గున్నారు

# ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వ్యాపారం చేసుకోవాలి- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన అరంగర్ లోని చిరు వ్యాపారాలు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వ్యాపారం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తాలో ఉన్న చిరు వ్యాపారులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి చాలా రోజుల నుండి తాము అరంగర్ చౌరస్తా వద్ద వ్యాపారం చేసుకుంటున్నామని కానీ ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తెలపడంతో శనివారం ఆరాంఘర్ లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటించారు. చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ట్రాఫిక్ పోలీసులకు సూచించారు అయితే చిరు వ్యాపారులు కూడా ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫుట్ పాత్ లను ఆక్రమించకుండా వెనకవైపు వ్యాపారాలు నిర్వహించుకోవాలని వారికి సూచించారు. పోలీసు అధికారులు చేసే సూచనలు పాటించాలని వారికి ఇబ్బందులు కలిగేలా పనులు చేయొద్దని చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే తెలియజేశారు.

## సమస్యలపై సమిష్టిగా పోరాడాలి

**-26న జరిగే రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయండి**
**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జర్నలిస్టులంతా ఐక్యతతో సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధ్వంద వైఖరిని ప్రతిఘటించాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎల్బీనగర్ నియోజకవర్గం కమిటీ నూతన కార్యవర్గం శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం నియమ నిబంధనలు, కార్యాచరణ తదితర అంశాలపై నూతన కార్యవర్గానికి దిశా నిర్ధేశం చేశారు. అనంతరం మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల పక్షాన నిలిచి సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి, ఏ ఒక్క పత్రికకు అనుబంధం కాదని,పాలకుల పక్షం అంతకన్నా కాదని,ప్రజల పాత్రికేయుల పక్షం ఉంటుందని అన్నారు.రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గాల వారీగా యూనియన్ బలోపేతం చేయడం ద్వారా జర్నలిస్టుల రక్షణక,హక్కుల సాధనకై పోరాడతామని అన్నారు. ఈనెల 26న జరిగే ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రతిపాదిత కార్యవర్గ సభ్యుడు సానెం శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు రుద్రాల శ్రీరాములు,ఉపాధ్యక్షులు రావుల నాగరాజు,రషీద్,సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ నేత, వెంకట్ రాములు,కోశాధికారి నంబి పర్వతాలు,అడ్వయిజర్ కిరణ్, సభ్యులు గిలకత్తుల శ్రీనివాస్, వేముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం గొప్ప కార్యక్రమం

**- రంగారెడ్డి గ్రంథాలయ చైర్మెన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డి**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)**:హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఎంతో గొప్పదని రంగారెడ్డి గ్రంథాలయ చైర్మెన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డి తెలిపారు.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 వ అన్నదాన కార్యక్రమం లో జబర్దస్త్ టీం సభ్యుడు రాంప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 2000 మందికి హోప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.అన్న దాన కార్యక్రమం 150 వారాలుగా కొనసాగడం ఎంతో గొప్ప విషయమని జబర్దస్త్ ఫేం రాంప్రసాద్ తెలిపారు. 2 వేల మంది ఒక పద్దతి క్రమంలో భోజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సంధర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం ప్రారంభం చేసిన అన్న సమారాధన నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 11ఏళ్ల బాలిక ప్రాణం ఖరీదు 4 లక్షలు

**వ్యవస్థ భ్రష్టు పట్టింది**
**డబ్బులు ఇవ్వడంతో అధికారులు నోర్లు మూతపడ్డాయి**
**ఇంత రాద్ధాంతం జరుగుతున్న నిచ్చహాయ స్థితిలో పోలీసులు**
**ధనార్జన కోసం వ్యవస్థలన్నీ నిర్వీర్యం**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** అభం శుభం తెలియని ఒక పసిపాప నిండు ప్రాణాలు కోల్పోయింది. 11 ఏళ్ల చిరు ప్రాయంలో ధనార్జన కోసం ఏర్పాటు చేసిన హాస్పటల్ యాజమాన్యం నిర్లక్ష్యానికి బలైయింది. చర్యలు తీసుకోవాల్సిన వ్యవస్థలు కుప్పకూలడంతో పేదల ఆరోగ్య పరిస్థితి అగమ్య గోచరంగా నే కనిపిస్తు ఓది. ఆ చిన్నారి ప్రాణానికి పోలీసుల సాక్షిగా 4 లక్షలకు వెల కట్టి హాస్పటల్ యాజమాన్యం చేతులు దులుపుకుంది. ఓ నిండు ప్రాణం బలితీసుకున్న వైద్యుల నిర్లక్ష్యం నేరం కాదా ప్రాణానికి వెలకట్టి రాజీ చేసే మనుషులను ఏమనాలి డాక్టర్స్ ఇలా ప్రాణాలు తీస్తూనే,ఎటువంటి అనుమతులు లేకుండా డబ్బే పరమా వధిగా హాస్పిటల్ లు కొనసాగించినంత కాలం ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉంటాయి. ధనార్జనే ధ్యేయంగా హాస్పటల్స్ ఏర్పాటు చేసి, నిబంధన లు పాటి ంచకుండా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. వీరికి రక్షణగా చట్టం ముసుగులో కొంత మంది సహకరిస్తూనే ఉన్నారు.వాటిపై ఎటువంటి విచారణ ఉండదు,రాజీ పేరుతో డబ్బులు వెదజల్లి. మళ్లీ తమ నైజం ప్రదర్శిస్తూనే ఉంటారు. వైద్య ఆరోగ్య శాఖ నుంచి అధికారులు రాలే. ఓ ప్రాణం పోయినా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వనస్థలిపురం తన్వి హాస్పిటల్వైపు కన్నెత్తి చూడలేదు.వారికి ప్రతి నెలా మామూళ్ల రూపంలో వచ్చే లంచాలే ప్రధాన కారణం.వనస్థలిపురం సుష్మా థియేటర్ రోడ్ హుడా సాయి నగర్ లో ఉన్న తన్వి హాస్పిటల్ దారుణాలు వర్ణనాతీతం. అడ్మినిస్ట్రేషన్ వర్కర్ గా పనిచేస్తున్న రాము అనే వ్యక్తి అంతా తానై వ్యవహరిస్తు,హాస్పిటల్ లో గర్భస్థ పరీక్షలు కూడా చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా గర్భస్రావం చేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయ్.ఇంత దారుణం జరిగి ఓ పసి పాప ప్రాణం తీసిన తన్వి హాస్పిటల్ పై చర్యలు తీసుకుంటారో, ఆ దిశగా ప్రభుత్వం అధికారులు ఆలోచన చేస్తారా, లేదా మరిన్ని ప్రాణాలు పోయే వరకు ఇదే ధోరణి అవలంబిస్తారా అని బంధువులు రోదనతో బాధపడుతున్న వైనం మృతురాలి బంధువులు అక్కడికి వచ్చిన ప్రజలు ఈ కార్పొరేట్ హాస్పిటల్ ని వెంటనే సీల్ చేయాలని డిమాండ్ చేశారు




## శర్మిష్ఠా షెనాయ్ 'క్యాండిల్ ఇన్ ది విండ్' పుస్తకం ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)**: ప్రముఖ ట్రూ క్రైమ్ రచయిత, విక్రమ్ రాణా మిస్టరీ సిరీస్ రచయిత శర్మిష్టా షెనాయ్ తాజా పుస్తకం 'క్యాండిల్ ఇన్ ది విండ్స్' పుస్తకాన్ని మాధాపూర్‌లోని స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ డిజి %ఉ% డైరెక్టర్ శిఖా గోయెల్ ఆవిష్కరించారు.మహిళలపై జరిగిన నేరాలను పోలీసు కేస్ ఫైల్స్ ఆధారంగా సమగ్రంగా వివరించారు. ఈ 'క్యాండిల్ ఇన్ ది విండ్' పుస్తకంలో ఐదు నిజ జీవిత కథలు కలవు. ఈ పుస్తకంలో మహిళలపై జరిగిన నేరాలు,వ ూనసిక, సమాజం, వ్యవస్థల వైఫల్యాలు స్పష్టంగా ప్రతిబింబించబడ్డాయి. ఇందుల ోని ఐదు హృదయాన్ని కదిలించే కథలు ఉన్నాయి.అవి.. ది కిడ్నాపింగ్ ఆఫ్ బేబీ ఇషిత – మాతృ హృదయం ఎలా నేరానికి దారి తీసిందో వివరిస్తుంది. ఇన్నోసెన్స్ రాబ్డ్ – బాలలపై లైంగిక దాడి, కుటుంబం చేసిన న్యాయ పోరాటం ఉంది. అన్‌రిక్వైటెడ్ లవ్ – అబద్ధపు ప్రేమ, కోర్టు గదిలో నడిచే థ్రిల్లర్ ఇది. ఇన్ ది నేమ్ ఆఫ్ ది చిల్డ్రన్ – రక్షించాల్సిన సంస్థలే నిరాధార బాలికలను ఎలా మోసం చేశాయో చూపిస్తుంది.ఈ సందర్భంగా రచయిత శర్మిష్టా షెనాయ్ మాట్లాడుతూ... ఈ కేసులను హైదరాబాదు పోలీస్ శాఖలో శిఖా గోయెల్,ఆమె బృందం దర్యాప్తు చేశారన్నారు.ఈ పుస్తకం ఆ దిశగా ఒక చిన్న అడుగు అన్నారు. ఇది బాధితులకు ఆశను కలిగిస్తుందన్నారు. తమ ఫిర్యాదులు వృథా కావన్న నమ్మకం కల్పిస్తుందని చెప్పారు.పుస్తక ఆవిష్కరణ అనంతరం శిఖా గోయెల్, శర్మిష్టా షెనాయ్ ప్యానల్ చర్చ నిర్వహించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, హైదరాబాదు లిటరరీ ఫెస్టివల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఉషా రామన్ ఈ చర్చను సమన్వయం చేశారు. ఇందులో ఈ పుస్తకం వెనుక ఉన్న ప్రేరణలు, మహిళలు, పిల్లల భద్రతపై సమాజం పాత్రను చర్చించారు. మహిళా సాధికారతకు, బాధితుల సహాయానికి విశేషంగా కృషి చేసిన భూమిక ఉమెన్స్ కలెక్టివ్ (ఎన్‌జీఓ) నుంచి కే సత్యవతి, న్యాయవాది, సామాజిక కార్యకర్త, ట్రైనర్, టెక్నికల్ పార్టనర్ 'భరోసా సెంటర్స్' తరుణి డైరెక్టర్ డాక్టర్ మమత రఘువీర్ ఆచంటను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ పిలాని, హెచ్‌ఎల్‌ఎఫ్ డైరెక్టర్ ప్రొఫెసర్ టీ విజయ్ కుమార్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హెచ్‌ఎల్‌ఎఫ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఉషా రామన్, ది టైమ్స్ ఆఫ్ ఇండియా మాజీ ఎడిటర్ కింగ్షుక్ నాగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రూపా పబ్లికేషన్స్, హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ (హెచ్‌ఎల్‌ఎఫ్) సంయుక్తంగా నిర్వహించారు. రచయిత గురించి శర్మిష్టా షెనాయ్ భారతదేశంలో అత్యంత విజయవంతమైన క్రైమ్ ఫిక్షన్, సైకాలజికల్ థ్రిల్లర్ రచయిత్రి. కిండిల్ అన్‌లిమిటెడ్‌లో 10 లక్షలకు పైగా పేజీలు చదవబడటంతో ఆమె ఇండియాలో అత్యధికంగా చదవబడుతున్న స్వతంత్ర క్రైమ్ రైటర్లలో ఒకరిగా నిలిచారు. షెనాయ్ రచించిన ట్రూ క్రైమ్ నవలల్లో ది హైదరాబాద్ హైస్ట్, క్యాండిల్ ఇన్ ది విండ్స్ ఉన్నాయి. ఇందులో తాజా పుస్తకం క్యాండిల్ ఇన్ ది విండ్స్ మహిళలు, పిల్లలపై జరిగిన నిజ జీవిత నేరాలను ఆవిష్కరిస్తుంది. ఈ రెండు పుస్తకాలు రూపా పబ్లికేషన్స్ ద్వారా వెలువడ్డాయి. ఇంకా విక్రమ్ రాణా మిస్టరీ సిరీస్లో ఏ సీజన్ ఫర్ డైయింగ్, సైలెంట్ విట్నెస్, అ థౌజండ్ స్కార్స్ %–% బుక్ 1: ది హంటర్, బుక్ 2: ది హాంటెడ్ వంటి పుస్తకాలు ఉన్నాయి. ఆమె స్వతంత్ర రచనల్లో సైకాలజికల్ థ్రిల్లర్ మర్డర్ ఇన్ ది చౌధరి ప్యాలెస్ (విశ్వకర్మ పబ్లికేషన్స్), కథల సంకలనం క్విర్కీ టేల్స్ ఉన్నాయి. శర్మిష్టా షెనాయ్ రాసిన సైలెంట్ విట్నెస్ పుస్తకం, దయాళ్‌బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్లో పీహెచ్‌డీ పరిశోధన కోసం ఎంపికైంది.ఈ పుస్తకాన్ని సైకాలజికల్ కోణంలో అధ్యయనం చేస్తున్నారు.రచయిత్రిగా మారక ముందు, షెనాయ్ టెక్నాలజీ రంగంలో టీసీఎస్, సత్యం, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలలో పని చేశారు.ఆమె యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ నుంచి ఎంటెక్ పట్టా పొందారు.

## అన్నదానం మహాదానం గొప్ప కార్యక్రమం

**- రంగారెడ్డి గ్రంథాలయ చైర్మెన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)**:హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఎంతో గొప్పదని రంగారెడ్డి గ్రంథాలయ చైర్మెన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డి తెలిపారు.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 వ అన్నదాన కార్యక్రమం లో జబర్దస్త్ టీం సభ్యుడు రాంప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 2000 మందికి హోప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.అన్న దాన కార్యక్రమం 150 వారాలుగా కొనసాగడం ఎంతో గొప్ప విషయమని జబర్దస్త్ ఫేం రాంప్రసాద్ తెలిపారు. 2 వేల మంది ఒక పద్దతి క్రమంలో భోజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సంధర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం ప్రారంభం చేసిన అన్న సమారాధన నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ
# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- మైలార్దేవుపల్లి డివిజన్‌లో మౌలిక వస్తువుల కల్పనకు కృషి
- మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
- మైలార్దేవుపల్లి డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోస్' కాలనీ లో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా 48 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పైప్ లైన్ పనులను అదే విధంగా డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, మధుర నగర్ లో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం జిహెచ్ఎ ంసి, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో కలిసి మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ఎక్కడ కుండా నాణ్యత లోపాలు లేకుండా సకలం లో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,నాయకులు బుచ్చి రెడ్డి, నరసింహ రెడ్డి, చందు నాయక్, రమేష్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, రాజేష్, అనిల్ రెడ్డి, భవాని, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీపీఏ ఆధ్వర్యంలో జీఎస్టీపై సదస్సు

-హాజరైన తెలంగాణ హైకోర్టు జడ్జ్ వాకిటి రామకృష్ణారెడ్డి
-టీటీపీఏ ఆధ్వర్యంలో ప్రముఖులకు ఘన సన్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ అసోసియేషన్(టీటీపీఏ) ఆధ్వర్యంలో 'జీఎస్టీ ట్రిబ్యునల్ రోల్ ఆఫ్ టాక్స్ ప్రొఫెషనల్' అనె అంశంపై శనివారం నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు జడ్జ్ వాకిటి రామకృష్ణారెడ్డి, జీఎస్టీ అడిషనల్ కమిషనర్ సంయుక్తారాణి, నల్సార్ యూనివర్సిటీ పూర్వ రిజిస్టర్ డాక్టర్ కె.విద్యుల్లతా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం జీఎస్టీ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ మెంబర్ గా నియమాకమైన వేమిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు అడిషనల్ సోలిసిటీ జనరల్ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ద్వారకానాథ్ లను టీటీపీఏ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కన్వీనర్ గా న్యాయవాది అంజలి వ్యవహ రించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.నర్సింగ్ రావు, కార్యదర్శి పి.గోపాల్, ట్రెజరర్ కె.హుస్సేన్ వల్లి, కె.వి.రమణమూర్తి, బి.దుర్గాప్రసాద్ రావు, ఎస్.రామరావు, సి. హెచ్.శ్రీనివాస్, పీ.వీ.సుబ్బారావు, సి. హెచ్.నర్సిరెడ్డి, వి.నాగేంద్రప్రసాద్, ఎం.అమరేందర్, ఎం.దయాకర్ రెడ్డి, నాగేష్ రంగి, డా.టి.రమేష్ బాబు, టీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

# సగర బతుకమ్మ పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీన హైదరాబాద్ ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో నిర్వహించనున్న సగర మహిళా బతుకమ్మ ఉత్సవాల పోస్టర్ ను రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర లు ఆవిష్కరించారు. తెలంగాణ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సగర మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి సగర, కోశాధికారి సూర జయమ్మ సగర, మణికొండ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు సునీత సగర, సభ్యులు రోజా సగర, నిర్మల సగర తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్ హైదరాబాద్‌లో 120 పై గా రకాల ప్రాపర్టీ షోను నిర్వహించింది



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** ఇండియన్ బ్యాంక్ హైదరాబాద్‌లో సర్ఫేస్ ప్రాపర్టీస్ ప్రదర్శనను నిర్వహించింది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన ప్రాపర్టీషను జోనల్ మేనేజర్ కే శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు దారులు అమ్మకం దారులకు వాణిజ్యపరమైన నివాసప్రభవ్యైన గృహాలు అందుబాటులో ఉంటాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని రకాల సదుపాయాలతో అందుబాటులో తీసుకువచ్చామని వివరించా రు. ఈ ప్రదర్శనలో భాగంగా 120 పైగా ప్రాపర్టీస్ ని అందుబాటులో ఉంచామని వాటిని గమనించి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ సౌకర్యాలను అందుబాటు ధరల్లో అందించేందుకు కృషి చేశామని అన్నారు. అనంతరం జోనల్ మేనేజర్ స్వర్ణ ప్రవ మాట్లాడుతూ.. బ్యాంకులు కూడా లోన్ సదుపాయం కల్పించే విధంగా అన్ని సౌకర్యాలు అనుమతులు ఉన్నాయని సూచించారు. అసెట్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు అటాచ్ చేసిన ఆస్తుల అమ్మకం ద్వారా ఎన్ పి ఏ లను తగ్గించడం లో సహాయపడటమే కాకుండా, బ్యాంకింగ్ వ్యవస్థలోకి మల్కాజ్‌గిరి జోన్ జోనల్ మేనేజర్ శ్రీమతి స్వర్ణ ప్రవా, బలమైన ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడానికి బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలను హైలైట్ చేశారు. ఇండియన్ బ్యాంక్ నికర ఎన్ పి ఏ ప్రస్తుతం కేవలం 0.19% వద్ద ఉందని ఆమె పేర్కొన్నారు. అసెట్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు అటాచ్ చేసిన ఆస్తుల అమ్మకం ద్వారా %చీూ% లను తగ్గించ˘డంలో సహాయపడటమే కాకుండా, బ్యాంకింగ్ వ్యవస్థలోకి ఈ ఆస్తి ప్రదర్శన ఇండియన్ బ్యాంక్ యొక్క పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ మరియు కస్టమర్-కేంద్రీకృత చొరవలకు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, అదే సమయంలో కొనుగోలుదారులకు ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుంది. మల్కాజ్‌గిరి జోన్ జోనల్ మేనేజర్ %శ్రీ% స్వర్ణ ప్రవా, బలమైన ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడానికి బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలను హైలైట్ చేశారు. ఇండియన్ బ్యాంక్ నికర ఎన్ పి ఏ ప్రస్తుతం కేవలం 0.19% వద్ద ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ ఆస్తి ప్రదర్శన ఇండియన్ బ్యాంక్ యొక్క పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ మరియు కస్టమర్-కేంద్రీకృత చొరవలకు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, అదే సమయంలో కొనుగోలుదారులకు ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ అధికారులు శశి కుమార్, ఏజీఎం, ఎఫ్ జి ఎం ఓ హైదరాబాద్,నిశాంత్ శుక్లా, ఏజీఎం, ఎస్ ఏ ఎం.వి హైదరాబాద్,అభిషేక్ రంజన్, డి జెడ్ ఎమ్, జెడ్ ఓ హైదరాబాద్,వాసుదేవ ఎస్. తదితరులు పాల్గొన్నారు.

# పంచశీల పాఠశాలలో బతుకమ్మ వేడుకలకు హాజరైన మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (కూకట్ పల్లి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పంచశీల పాఠశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు స్వయంగా తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలు ఆకుట్టుకున్నాయని, పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ద్వారా చదువుకునే పిల్లలకు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెరిగిందని, ఇలాంటి వేడుకల ద్వారా పిల్లలు మన సంస్కృతికి మరింత దగ్గర అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచశీల పాఠశాలల అధినేత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు అనిత, మహిళా టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయన, దేవి దర్శనం చేసుకుని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం దుర్గామాతను ప్రార్థించారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు సాంప్రదాయ పూర్వక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయ దర్శనం ఎప్పుడూ ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. అమ్మ ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని అమ్మవారిని వేడుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, స్థానిక నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్**
**- మణికొండ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత ఈసేవా కార్యక్రమం**
**- కాలనీ వాసులతో కలిసి రోడ్లు శుభ్రం చేసిన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ అన్నారు.స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ, బటర్ ఫ్లై పార్కులో రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ వారితో కలిసి మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ క్లీనింగ్ ప్రక్రియలో పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటితోపాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇండ్లలోని చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి మున్సిపాలిటీ నుంచి వచ్చే చెత్త బండ్ల లోనే మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను చెత్త కాకుండా చెత్తను రోడ్లపై బహిరంగ ప్రదేశాల్లో వేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. వర్షాకాలం కావడంతో ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా,చూసుకుని, పాత టైర్లు పాత సామాన్లలో నీరు నిలిచి దానివల్ల దోమలు, ఈగలు చేరి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీలో ప్రతి ఒక్క కాలనీ అసోసియేషన్ నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, యువకులు భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీ న్యూస్ రిపోర్టర్ ఎడ్ల రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన సహ పాత్రికేయులు**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**టీ న్యూస్ ఛానల్లో సిటీ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న రిపోర్టర్ ఎడ్ల రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద అట్టహాసంగా జరిగింది. రంజిత్ కుమార్ జన్మదినం సందర్భంగా సహపాత్రికేయులు కూకట్ పల్లి ఆంధ్రప్రభ జోన్ ఇన్చార్జి దాసరి రాహుల్ ప్రదీప్, తెల్ల హరికృష్ణ సహపాత్రికే యులతో కలిసి రంజిత్ కుమార్ ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహపాత్రికేయులు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి ప్రజల మనసులను ఆకట్టుకునే విధంగా చిత్రీకరిస్తాడని అన్నారు. టీ న్యూస్ ఛానల్లో అంచల ంచలుగా ఎదుగుతూ ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ రవి, పంతం వెంకటేష్ పటేల్, మణి శంకర్ నాయుడు, ఇప్ప రాకేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, శ్యాం సుందర్ పటేల్, రెహమాన్, భాను, బలరాం శ్రీను, కాసాని రంజిత్, నజీర్, సైదులు, అనిల్, కోటేశ్వర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ చట్టాన్ని సవరించాలి

**- 58 కులాలకు న్యాయం చేయాలి**
**- మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు**



**మహేశ్వరం, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి)** లతెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడి ఉన్న 40 లక్షల మంది మాలల భవిష్యత్తును అవగాహన లేక తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన మాలల ను వర్గీకరణ చట్టం జీవో నెంబర్ 99 వల్ల ఎస్సీలను మూడు గ్రూపులుగా చేసి 26 కులాలను మూడో గ్రూపులో చేర్చినారని ఇట్టి కులాలకు ఐదు పర్సెంట్ మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకుల డిమాండ్ చేశారు.విద్య ఉద్యోగాల్లో 26 ఉప కులాలకు 22వ రోస్టర్ పాయింటు కేటాయించడం వల్ల ఎస్సీలలోని 59 కులాలలో 58 కులాలకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారని జీవో నెంబర్ 99. వెంటనే అసెంబ్లీలో సవరణ చేసి కులాలకు న్యాయ ౦౦ చేయాలని తెలంగాణ రాష్ట్ర మూల సంఘాల జేఏసీ నాయకులు తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి ఎస్సీ వర్గీకరణ వల్ల జరుగుతున్న అన్యాయాన్ని వారు గణాంకాలతో సహా వివరించారు ఇటీవల జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ. శాతవాహన యూనివర్సిటీ లలో జరిగిన అడ్మిషన్లలో 58 ఉపకులాలకు పూర్తిగా అన్యాయం జరిగిందని ఈ దారుణాన్ని బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీలో" మాలలకు" న్యాయం జరిగే విధంగా పోరాడాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్ గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న ) గౌరవ అధ్యక్షులు చెరుకు రామచందర్. తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం నాయకులు కె బాలకృష్ణ... బేగరి దేవదాస్, తెలంగాణ మాల యూత్ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ బి వీరస్వామి, తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ అధ్యక్షులు మాదాసు రాహుల్ రావు, ఉస్మానియా యూనివర్సిటీ "హంస" అధ్యక్షులు నామ సైదులు, చీఫ్ కోఆర్డినేటర్ తాళ్లపల్లి రవి, వర్కింగ్ చైర్మన్లు మంత్రి నరసింహయ్య. నల్లల కనకరాజు, భీమ్సేన, రావుల అంజయ్య, నాలుకల నర్సింగరావు, నాతోపాటు తెలంగాణలోని 33 జిల్లాల పాల సంఘాల జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు మందాల భాస్కర్. బేర బాలకిషన్ (బాలన్న )లు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి....రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి అవిశ్రాంతంగా కృషిచేసిన" మాల సామాజిక వర్గాన్ని" రాజకీయంగా అణగదొక్క కుట్రలు చేస్తున్నారని రేపు జరగబోయే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో మాలల సత్తా ఏందో చూపిస్తామని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షతో మాల సామాజిక వర్గానికి చేసిన అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాల మంత్రులు మాల శాసనసభ్యులు. మాల సామాజిక వర్గానికి పట్టించుకోకుండా. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న. రాష్ట్ర ప్రభుత్వంపై వెంటనే ప్రశ్నించి. ఢిల్లీలో మన సామాజిక వర్గానికి రాహుల్ గాంధీ గారి అపాయింట్మెంట్ ఇప్పించాలని.. లేకపోతే. తెలంగాణలో ఉన్న యావత్ మాల సమాజం హక్కుల కోసం జరుగుతున్న అన్యాయంపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క. రాష్ట్ర మంత్రి వివేక్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యమంత్రిగా అత్యంత సన్నిహితుడు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినినిలదీయాలని మాల సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.



# ఆడపడుచుల పెద్ద పండుగ బతుకమ్మ :రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** తొమ్మిది రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనదని కార్పొరేటర్ అన్నారు.పాఠశాలలకు రేపటి నుండి సెలవు రోజులు అవ్వడం వలన శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినులు తెచ్చిన తంగేడు, గునుగు, తామర, చామంతి, బంతి పూలతో తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా పేర్చిన బతుకమ్మను చూసి కార్పొరేటర్ గారు అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులకు చప్పట్లు కొడుతూ విద్యార్థినిలతో ఆడి పాడి వారిలో జోష్ నింపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందని ప్రకృతి మనిషికి జీవంతో పాటు అహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుందని అలాంటి ప్రాస్తశ్యం బతుకమ్మ పండుగకు ఉందని తెలిపారు. 9 రోజులు 9 రూపాల్లో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో 'బతుకమ్మ' పండుగను తెలంగాణ వ్యాప్తంగా పిల్లాపెద్ద ప్రతిఒక్కరూ ఘనంగా జరుపుకుంటారని 9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, పి.ఆర్.టీ.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, పిఈటీ కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, ఆంజనేయులు, కర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## రేణు అగర్వాల్ హత్య కేసులో కీలక సమాచారం ఇచ్చిన క్యాబ్ డ్రైవర్

### పోలీసులకు సహకరించిన శ్రీకాంత్ కు రివార్డ్ అందజేసిన సిపి అవినాష్ మహంతి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**ఇటీవల నగరంలో సంచలం సృష్టించిన రేణు అగర్వాల్ హత్య కేసులో నిందితులను త్వరత గతిన పట్టుకునేంద కు సహకరించిన ఒక క్యాబ్ డ్రైవర్ ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సన్మానించారు. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురైన సంఘటన సంచలనం సృష్టించింది. అయితే ఇదే ప్రాంతానికి చెందిన డ్రైవర్గా పనిచేస్తున్న శ్రీకాంత్ పోలీసులకు ఇచ్చిన సమాచారం నిందితులను త్వరగా పట్టుకునేందుకు ఉపయోగపడింది. క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు ఝూర?ండ్ రాష్ట్రానికి చెందిన రోషన్, హర్ష, రాజకుమార్ లను అరెస్టు చేసి రిమాండ్ పంపించారు. కాగా ఒక బాధ్యత కలిగిన పౌరుడుగా పోలీసులకు సహకరించి నేరాన్ని చేదించేందుకు తన వంతు గా కృషి చేసిన శ్రీకాంత్ ను శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాల యంలో అతనిని సత్కరించి రివార్డ్, నగదు అందజేశారు. మరోవైపు ఎంతో కీలకంగా మారిన ఈ కేసును దర్యాప్తు చేసిన బాలానగర్ డిసిపి సురేష్ కుమార్, కూకట్ పల్లి పోలీసులను సిపి అవినాష్ మహంతి అభినందించారు.

## నేడు బాలానగర్ లో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు

### మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**ప్రతి యేటా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా నేడు సాయంత్రం 6:00 గంటల నుండి బాలానగర్ దుర్గామాత గుడి ఎదురు రోడ్డు వద్ద బతుకమ్మ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచ్చేయుచున్నారు. కావున స్థానిక నాయకులు, కాలనీ, బస్తిల అసోసియేషన్ సభ్యులు, ఆడపడుచులు అందరూ తమ తమ బతుకమ్మలతో భారీ సంఖ్యలో పాల్గొని ఎంగిలిపూల బక్కమును విజయవంతం చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మార్కెట్ యార్డును సందర్శించిన పలు దేశాల ప్రతినిధులు...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** ఆసియాలోనే ఖండంలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్ యార్డుగా పేరు పొందిన బోయినపల్లి కూరగాయల మార్కెట్ యార్డును వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు శనివారం సందర్శించారు.జాంబియా,ఇరాన్, జింబాబ్వే,కెన్యా ఇథియోపియా ,నైజీరియా,దక్షిణాఫ్రికా,శ్రీలంక దేశాలకు ప్రతినిధులు మార్కెట్ లో పర్యటించి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భ ంగా మార్కెట్ లో చేస్తున్న క్రయవి క్రయాలు,విధివిధానాలపై సంబంధిత అధికారులు,నాయకు లు,వ్యాపారస్తులతో సుదీర్ఘంగా చర్చించారు.చిన్న రైతుల జీవనోపాధి మెరుగుపర్చడం,వారికి పంటలు పండించడంలో కొత్త పద్ధతుల ు,టెక్నాలజీలు,మార్కెటింగ్ వ్యూహాలతో శక్తివంతం చేసే అంశాలపై చర్చించారు.అదేవిధంగా మార్కెట్ యార్డులోని బయో ప్లాంట్ ను సందర్శించారు.ఈ మార్కెటింగ్,డిజిటల్ ప్లాట్ ఫార్మ్ లు,వ్యవసాయ మార్కెటింగ్ విధానాలు,రైతు సంఘాలు,సహకార సంఘాలు,వ్యాపారవేత్తల భాగస్వామ్యం,ధర లు,నిలువ సదుపాయాలు గురించి రైతులను వ్యాపారస్తులను అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

# కేటీఆర్ గొంతు చించుకొని అరిచినా, బట్టలు విప్పుకున్నా బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మరు

**కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ బీఆర్ఎస్**

**కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు లేదు**

**పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుంది**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**కేటీఆర్ గొంతు చించుకొని అరిచినా, బట్టలు విప్పుకున్నా బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. శ్రీరంగం మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని, రాజీనామాలు చేయమని చెబుతున్నారని, మీ హయాంలో నీతులు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని, ఉద్యమం పేరుతో రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు ఉందా ? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి బ్రష్టు పట్టించిన దుర్మార్గులు కేటిఆర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను చోరీ చేశారని కేటిఆర్ అంటుండు మేము కాంగ్రెస్ పార్టీలో చేరలేదు, బిఆర్ఎస్ లోనే ఉన్నామని ఎమ్మెల్యేలే చెప్తున్నారు. అలా అనడానికి కేటిఆర్ ఏలా అనగలుగుతున్నాడని అన్నారు. కేటీఆర్ మీ హయాంలో కోట్ల రూపాయలతో సంతలో పశువులగా 36మందిని మీరే కొన్నారు. అందుకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదా..? పార్టీ ఫిరాయింపులపైన ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసినా జనం కన్నెత్తి కూడా చూడరు అన్నారు. కేటీఆర్ ఆరోజు మీరెందుకు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదు..? ముగ్గురు ఎంపీలు, 16 మంది ఎమ్మెల్సీలను మీ పార్టీలో చేర్చుకున్నప్పుడు నీకు ఈ సంగతులు తెలియవా..? పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుంది. ప్రజాస్వామ్యం ఖుని చేసి బ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటిఆర్, కేసీఆర్ కొడుకు కూతురు ని డిబార్ చేసారని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర పరువు తీసింది నీ చెల్లె, నీ చెల్లెని డిబార్ ఎందుకు చేసావో ప్రజలకు చెప్పు కేటిఆర్. గ్రూప్1 పోస్ట్ కు 3కోట్లు తీసుకున్నారని వాళ్ళ తల్లిదండ్రుల ఉసురు పోసుకుండు కేటిఆర్. యూరియా కోరత దేశ వ్యాప్తంగా ఉన్నదని తెలిసి కూడా బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పై అబద్ద ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుస్తుంది కేటిఆర్ గుర్తు పెట్టుకోవాలి. మొదటి ఐదు సంవత్సరాలు మీ హయాంలో మంత్రి వర్గంలో మహిళా మంత్రి లేదు అని, మీరు ఒక్క సంవత్సరంలోనే బాండ్ల రూపంలో 500 కోట్లు దోచుకున్నారు. కేటిఆర్! తల, తోక లేకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, ప్రాజెక్టు కమిషన్ల కోసమే కట్టారు. హరీష్ రావు కాళేశ్వరం పై విచారణ అపమని పిరికొడి లాగా కోర్టు చుట్టూ తిరుగుతుండు. బావ, బామ్మర్ది హరీష్ రావు, కేటిఆర్ ల చిన్న మెదడు చితికిందని, తుమ్మిడీ హట్టి ప్రణాళిక మొదలవలేదు హరీష్ రావు. అప్పుడే దోపిడీ అంటున్నారు. నీకు, నీ పార్టీకి ఇక బతుకు లేదు భవిష్యత్తు లేదు..మీ నాయన నువ్వు ఫెయిల్యూర్ మీ చెల్లె మాటలకు జవాబ్ చెప్పు. ఆడ పిల్ల మీద దాడి చేయకుండా ముందు మీ కుటుంబ పంచాయితీ ని పరిష్కరించుకో కేటిఆర్. అవినీతి చేసిన మిమ్ముల్ని ఫామ్ హౌస్ లో దాక్కున్నా, ఎలుక బొక్కలో దాక్కున్నా గుంజుకొచ్చి బొక్కల వేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని అన్నారు. కేటీఆర్ ఇంకా పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తాము అని, ఓట్ల చోరీ కన్నా ఎమ్మెల్యే చోరీ చాలా దుర్మార్గం, చాలా దారుణం అని అంటున్నారు. బీజేపీ - ఎన్నికల సంఘం చేపడుతున్న ఓట్ చోరీ పై "ఓటర్ అధికార్ యాత్ర" తో క్షేత్రస్థాయి పోరాటానికి దిగారు. ఓట్ చోరీ జరిగిందని రాహుల్ గాంధీ యువతను మేల్కొలుపుతున్నాడు. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందని, ఇటు ఎన్నికల కమిషన్, అటు బిజెపి చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట పడేవరకు ఉద్యమం ఆగదు అని అన్నారు. మీరు రాష్ట్రాన్ని దోచుకుని, బ్రష్టు పట్టించినా సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాడిలో నడిపిస్తుండు అని, 2047 వరకు తెలంగాణ రాష్టాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండు అన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన

### - ఆచరణ అమోఘం ప్రజా సంక్షేమంలో నూతన అధ్యాయంగా నిలిచింది

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నది ప్రజా ప్రభుత్వమని నిరంతరం ప్రజలకు అందుబాటులో అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు .సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి నాంది పలికింది అన్నారు. మూతపడిన ఐడియల్ కంపెనీ ఎన్నో ఏళ్లుగా వాటర్ వర్క్స్ కు సుమారు రూ.40 కోట్లు బాకీ పడింది. ఈ కారణంతో కంపెనీలో పనిచేసి రిటైర్ అయిన 170 కుటుంబాలకు వాటర్ వర్క్స్ సంస్థ నీటి సరఫరాను నిలిపివేసింది. సదరు



బాధితులు రమేష్ కి సమస్యను విన్నవించడంతో ఆయన వాటర్ వర్క్స్ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో వారు రమేష్ కి, వాటర్ వర్క్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కుక్కల రమేష్, అరుణ్, మధు, నర్సింగరావు, శివా చౌదరి, రాజేందర్, జ్యోతి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ శాంతి అవార్డు-25కు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి ఎంపిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** : గత 25 ఏళ్లుగా నిరంతరం సమాజసేవ, బలహీన వర్గాల అభివృద్ధికి సేవలందిస్తూ, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఏనుగు జంగా రెడ్డికి రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే గ్లోబల్ పీస్ అవార్డు-2025ను ఈనెల 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామానికి చెందిన ఏనుగు జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో అంచెలం చెలుగా ఎదిగి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా ఎన్నో పదవులు అలం కరించారని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, యువకుల సంక్షేమం, మహిళాభివృద్ధి కొరకై నిరంతరం పాటుపడుతూ ఎన్నో అవార్డులు అందుకున్నారని చెప్పారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు, శాంతి, సామరస్యం, మత సామరస్యం, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఉచిత ఆరోగ్య శిబిరాలు, లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల నుండి ఎన్నో ప్రశంసలు అందుకు న్నారని తెలిపారు.



# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

- 21వ డివిజన్ ప్రజలకు అన్యాయం
- టాక్సులు కడుతున్నా అభివృద్ధి పనులు ఇంకా గాలిలోనే
- 21వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్



**మహేశ్వరం, సెప్టెంబర్ 20,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని బడంగ్ పేట 21వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్అన్నారు.ప్రజలు క్రమం తప్పకుండా టాక్సులు కడుతున్నప్పటికీ, గతంలోనే ఆమోదించిన అనేక అభివృద్ధి పనులు ఇంతవరకు ప్రారంభం కావడం లేదు. దీనిపై 21వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ గారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు 03/07/2023 %–% భీష్మ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ డోమ్ ఆడిటోరియం 15,00,000, 12/12/2022 %–% భీష్మ నగర్ కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి 8,00,000,గండారెడ్డి నగర్ కాలనీ ఓపెన్ జిమ్ 15,00,000,13/05/2023 %–% భీష్మ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ఎలక్ట్రిఫికేషన్ 10,00,000,కొన్ని పనులకు ఇప్పటికే టెండర్లు పూర్తయినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.21వ డివిజన్ ప్రజలపై ఎందుకు చిన్న చూపు చూపుతున్నారు? మా ప్రజలు టాక్సులు కట్టడం లేదా? గతంలో ఆమోదం వచ్చిన పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండడం ప్రజలతో జరిగిన పెద్ద అన్యాయం. వెంటనే పనులు ప్రారంభించకపోతే, ప్రజలందరితో కలిసి కార్పొరేషన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టక తప్పదు" అని మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాలగూడం రామకృష్ణారెడ్డి, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్, సతీష్ నందా, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత జాబితా భూములను ఆన్లైన్లో నమోదు చేయాలి

- ఫార్మా భూ బాధిత గ్రామాల రైతులు
- అవార్డులు రద్దు చేసిన కాపీలు కలెక్టర్ కు అందజేత
- నాడు అండగా ఉంటామని నేడు మాట తప్పారు



**యాచారం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ నాలుగు గ్రామాల పలువురు బాధిత రైతులు శనివారం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కానమోని గణేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డీఓ అనంతరెడ్డిని కలిశారు. అనంతరం కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో రైతులు పాల్గొని వారి గోడును విన్నవించారు. రైతుల భూములకు అవార్డులు రద్దు చేసిన ఆర్డర్ కాపీలను, స్టే ఆర్డర్ కాపీలను, హైకోర్టు అఫిడవిట్ కాపీలు, భూములపై అన్ని హక్కులు కల్పించాలన్న హైకోర్టు ఆర్డర్ కాపీలు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు అండగా ఉంటామని చెప్పిన వీడియోలను రైతులు.. కలెక్టర్కు నివేదించారు. అనంతరం రైతులు మాట్లాడారు. గతంలో ఉన్న ఆర్డీవో వెంకటాచారి వల్లనే రైతుల పేర్లు ఆన్లైన్లో నుంచి తొలగించారని నమోదు కాలేదని నమోదు విషయమై హైకోర్టు ఇచ్చిన అఫిడవిట్ కాపీని కలెక్టర్కు అందజేశామన్నారు. హైకోర్టు రైతులకు అన్ని హక్కులు కల్పించాలని ఇచ్చిన ఆర్డర్ కాపీని కూడా కలెక్టర్కు నివేదించామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాటి ముఖ్య నేతలు రేవంత్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్రెడ్డి రంగారెడ్డి నాడు రైతులకు అండగా ఉంటామని రైతుల భూములు కాపాడుతామని నాడు మాట ఇచ్చి నేడు మాట తప్పుతున్నారని అన్నారు. నాడు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను వీడియోలతో సహా కలెక్టర్కు అందజేశామన్నారు. నిషేధిత జాబితా నుంచి రైతుల పేర్లు తొలగించి ఆన్లైన్లో నమోదు చేయాలని విన్నవించారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించారని ప్రభుత్వంతో చర్చించి పది రోజుల్లో సమస్యలన్నిటికీ సమాధానం చెబుతామని కలెక్టర్ చెప్పారని రైతులు తెలిపారు. పలువురు రైతులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# శ్రీనివాస హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

- సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన శ్రీనివాస హై స్కూల్ విద్యార్థులు
- చైర్మన్ లక్కరాజు శ్రీనివాసరావు
- డైరెక్టర్ ప్రిన్సిపాల్ లక్కరాజు రాధిక



**మహేశ్వరం, సెప్టెంబర్ 20,(ప్రజా జ్యోతి)** శ్రీనివాస హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.శ్రీనివాస హై స్కూల్, కొంగరకలాన్ లో బతుకమ్మ సంబరాలు,కోలాటాలు బతుకమ్మ పాటలు విద్యార్థిని విద్యార్థులు చే నిర్వహించారు.శ్రీనివాస హై స్కూల్, కొంగరకలాన్ లో విద్యార్థి%–%విద్యార్థినుల పాల్గొనికతో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి, బతుకమ్మ సంబరాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.ప్రతి కార్యక్రమానికి సహకరిస్తున్న తల్లిదండ్రులందరికీ పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ వేడుకలో చైర్మన్ లక్కరాజు శ్రీనివాసరావు, డైరెక్టర్ ప్రిన్సిపాల్ లక్కరాజు రాధిక, ఇన్‌ఛార్జ్ శ్రీమతి నీళ్ల సౌజన్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంలో మాట్లాడుతూ చైర్మన్ లక్కరాజు శ్రీనివాసరావు, మన పండుగల సాంప్రదాయాలను కాపాడే బాధ్యత ప్రతి పాఠశాలపై ఉంది అని తెలియజేశారు.డైరెక్టర్,ప్రిన్సిపాల్ లక్కరాజు రాధిక మాట్లాడుతూ, బతుకమ్మ, దసరా తెలంగాణలో అత్యంత ముఖ్యమైన పండుగలు. దసరా నవరాత్రుల్లో అమ్మవారిని ఘనంగా పూజించి మన మొక్కులను పూర్తి చేసుకుంటాము అని అన్నారు.



# ప్రధాని మోదీ జన్మదిన స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

- బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పఖ్వాడా (సేవా కార్యక్రమాల పక్షోత్సవాలు)లో భాగంగా బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షత శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ ఓల్డ్ హాఫీజ్ పేట్ హనుమాన్ దేవాలయంలో మోదీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నిస్వార్థ సేవ, దేశాభివృద్ధికి ఆయన పడుతున్న తపన ప్రతీ కార్యకర్తకు, ప్రతీ పౌరునికి ఆదర్శనీయం అన్ని అన్నారు.మోడీ జన్మదినాన్ని వేడుకగా కాకుండా, ప్రజాసేవతో జరుపుకోవాలనే గొప్ప సంకల్పంతో బీజేపీ సేవా పఖ్వాడా ను నిర్వహిస్తోంది అన్ని అన్నారు.

## యువత క్రీడలతో పాటు చదువుల్లోను రాణించాలి....



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** యువత క్రీడలతో పాటు చదువుల్లోను రాణించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పిలుపునిచ్చారు.బొల్లారం 8వ వార్డు కంటోన్మెంట్ పబ్లిక్ గ్రౌండ్స్ లో గార్డెన్ ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఛాంపియన్స్ కప్ సీజన్1 టోర్నమెంట్ ను శనివారం నిర్వహించారు.ఫైనల్ మ్యాచ్ కు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మ్యాచ్ ను తిలకించి టోర్నమెంట్ విన్నర్స్ బ్రాలర్స్ టీం కు ట్రోఫీతో పాటు 10వేల నగదు బహుమతి,రన్నర్స్ బ్లూ ఫ్లేస్ టీంకు ట్రోఫీతో పాటు 5వేల నగదు బహుమతులతో పాటు ఉత్తమ ప్లేయర్,స్ట్రైకర్,డిఫెండర్ ట్రోఫీలను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,నిత్యం క్రీడా మైదానాల్లో క్రీడల్లో తర్ఫీదు పొందుతు ఉండాలని తెలిపారు.క్రీడలు ఆరోగ్యానికి,శరీర దారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.యువత చెడు మార్గంలో వెళ్ళకుండా ఇలాంటి టోర్నమెంట్ లు నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నన్ నర్సింహన్,కదిర్వన్,జయప్రకాష్,వేణు గోపాల్ రెడ్డి,రాం,ప్రేం,శ్యాం,హయత్ తదితరులు పాల్గొన్నారు.



## హైద్రాబాద్ లో త్వరలో నాలా పక్కన కబ్జాల తొలగింపు: హైడ్రా కమిషనర్ రంగనాథ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**గ్రేటర్ హైదరాబాద్ లో ప్రధాన కబ్జాల తొలగింపు చర్యలు త్వరలో ప్రారంభం కానున్నాయి. నాలాలను ఆక్రమించిన నిర్మాణాల వల్ల వరద నీరు సాఫీగా పోకుండా సమస్యలు తలెత్తుతున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బృందం గుర్తించింది. నాలా ప్రవాహానికి అడ్డంకిగా మారిన ముఖ్యమైన నిర్మాణాలను మాత్రమే తొలగిస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వంతో చర్చించి పరిహార చర్యలు కూడా పరిగణనలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు.

## అన్నిటికన్నా గొప్పదానం రక్తదానం

**మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం**
**రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**
**బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్**




**మహేశ్వరం, సెప్టెంబర్ 20,(ప్రజా జ్యోతి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంగం బ్లడ్ బ్యాంక్ సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సేవా భావనతో రక్తదానం చేయడం ఒక గొప్ప పని అని, మోదీ జన్మదినాన్ని ఇలా సామాజిక సేవలతో జరుపుకోవడం ప్రతి ఒక్క కార్యకర్తకు గర్వకారణమని తెలిపారు. రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలు నిలబెట్టవచ్చు అని, నేటి యువత ఈ తరహా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, గడ్డం లక్ష్మా రెడ్డి, రామోజీ అమితా శ్రీశైలం చారి, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయేందర్ కుమార్, కార్యదర్శులు వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, మంజులా రాణి, బిజెపి నాయకులు ఎడ్ల మల్లేష్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, చేకూరి రాంబాబు గౌడ్, నరసింహా రెడ్డి, నరేష్, ప్రభాకర్, జంగా చారి, బీజేవైఎం నాయకులు నితిన్ రెడ్డి, నరేష్ యాదవ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న తల్లిని హతమార్చిన కొడుకు

**- పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**



**చేవెళ్ల సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** తాగుడుకు బానిసై కన్నతల్లిని కొడుకు హతమార్చిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల మండలం రేగడి ఘనపూర్ గ్రామానికి చెందిన గొంగుపల్లి జంగయ్య తండ్రి లేటు అనంతయ్య వయసు 43 సంవత్సరాలు తాగుడుకు బానిసై మద్యం మత్తులో తల్లి గొంగుపల్లి నర్సమ్మ ను కొడవలితో తలమెడపై నరికి హత్య చేశాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘట స్థలానికి పోలీసులు చేరుకొని హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజకీయ చైతన్యం రావాలి

**- బీసీ ఎస్సీ ఎస్టీ ల రాజాధికారం కోసం కృషి చేయాలి**
**- బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహారాజ్**
**-మాజీ ఐఏఎస్ చిరంజీవి**



**మహేశ్వరం, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లాలో రెడ్డి రాజ్యాన్ని భూస్థాపితం చేయడమే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా ప్రారంభ జేఏసీ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గౌరవ శ్రీ విశారదన్ మహారాజ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో దాదాపు 70 ఏళ్ళు రాజకీయమంతా రెడ్ల ఆధిపత్యంతో నడుస్తుందని విశారదన్ అన్నారు అందుకోసమే బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజకీయ చైతన్యం మహనీయులు పరిపాలించిన పూర్తి చరిత్ర రాజాతత్వం తెలియజేసి బి సి ఎస్ సి ఎస్ లను జేఏసీ చైతన్యం చేస్తుందని అన్నారు అనాదిగా వివిధ కులాలుగా విడిపోయిన 90% శ్రామిక వర్గాన్ని జేఏసీ వేదికగా ఏర్పాటుచేసి రాజాధికారం కోసం తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ ల రాజాధికారం కోసం కృషి చేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ ఐఏఎస్ చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో బడ్జెట్ రాజకీయ పదవులు అన్నింటిలో బీసీలకు అన్యాయం జరిగిందని చెప్పారు. రైతుబంధు అంతా రెడ్డి బంధుగా మారిందని మాట్లాడారు కమ్మ రెడ్డి వెలమలను వీఆర్కే గా వర్ణిస్తూ వాళ్ళ ఆదిపత్య అహంకారంతో బీసీ ఎస్టీలపై చేసే దోపిడిని జేఏసీ పేరుతో ఆరంభమైన వేదిక లో ఒకటై రాజ్యాధికారం పట్టుకొని వాళ్ళ మెడల్ పంచాలని తెలిపారు. ఈ సమావేశంలో నాగం కుమారస్వామి, రాఘవేంద్ర ముదిరాజ్, రాసాల వినోద్ యాదవ్, దాసోజు లలిత, తులసి గారి రవీందర్, మంచాల బిక్షపతి, గంట్లవెల్లి రాకేష్, అమరేందర్, లాలయ్య ముదిరాజ్, రాజు ముదిరాజ్, నరసింహ, భవాని శేఖర్, దేవేందర్, రవి, గజ్జల భాస్కర్, అనోక్, ఆంజనేయులు, దేవేందర్, రాములు, బడుసు రవీందర్, పొట్టగల దేవేందర్, కొండని యాదయ్య, రాజశేఖర్,అనుకు కుమార్,చింటూ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 4 పార్టీలు మారిన నీవా! నాపై విమర్శలు చేసేది?

**- ఏ హెూదాతో అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొడుతున్నావు**
**- చేవెళ్ల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్**
**- కోట్ల నిధులతో చేవెళ్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న**
**- నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా**
**- మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నంపై ఎమ్మెల్యే యాదయ్య ఫైర్**



**చేవెళ్ల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**ఇప్పటికే నాలుగు పార్టీలు మారిన రత్నం నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పై మండిపడ్డారు. శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలలో సిసి రోడ్లకు ఎంపీ నిధులతో సీసీ రోడ్లు ప్రారంభించడానికి నీకు ఉన్న హెూదా ఏమిటని ప్రశ్నించారు. అవును నేను పైరవికారుడినే అభివృద్ధి కోసమే చేవెళ్ల ప్రాంత కోసం నిధులకు పైరవీ చేశానన్నారు. కానీ నీలాగా ఫామ్ హౌస్ లో పైసల కోసం పైరవీలు చేయలేదని స్పష్టం చేశారు. ఎదుటివారి గురించి మాట్లాడే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని రత్నంకు సూచించారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని దమ్ముంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. జడ్పీ చైర్ పర్సన్ నుంచి ఇప్పటివరకు నీవు ఏమేమీ చేశావో అన్ని నాకు తెలుసని అన్నారు. ఇప్పటికే నాలుగు పార్టీలు మారిన రత్నం నాపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో మూడు మండలాలను మున్సిపాలిటీగా చేశానని ఈసీ మూసి వాగులపై వంతెనను నిర్మించానని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ముందుకు సాగని బీజాపూర్ హైవే పనులు వచ్చే నెలలో ప్రారంభమవుతున్నాయని ఇందుకోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి పర్యావరణవేతలతో చర్చలు జరిపి ఎన్జీటీలో కేసు వేకెట్ చేయించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి అత్యధిక నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. సీసీ రోడ్లు అండర్ డ్రైనేజ్ వీధి దీపాల కొరకు నిధులు మంజూరు చేయించాను అని గుర్తు చేశారు. బిజెపి నేతలు గోరంత ఉంటే కొండంత చేస్తున్నారని ఎద్దేవ చేశారు. చేవెళ్ల గ్రామానికి సిసి రోడ్డు వేయించానని ఐదు మండలాలలో 5000 మెట్రిక్ టన్నుల గోదాంలు నిర్మించానని ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇచ్చామని క్లస్టర్ల నిర్మాణం చేపట్టానని తెలిపారు. గ్రామాల సౌలభ్యం కోసం కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశానన్నారు. ముడిమ్యాల నుంచి మేడిపల్లి వరకు 17 కోట్లతో రోడ్డును నిధులు మంజూరు చేయించానని పనులు జరుగుతున్నాయి అన్నారు. అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టడానికి నీకు ఉన్న హెూదా ఏంటని ప్రశ్నించారు. చేవెళ్లలో త్వరలో బస్టాండ్ నిర్మాణం చేపడతానని 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చేవెళ్ల ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. 2014లో టిడిపిలో గెలిచి టీఆర్ఎస్ కాంగ్రెస్ ఎన్నికల ముందు బిజెపిలో ఇలా నాలుగు సార్లు పార్టీ మారాడని త్వరలో ఏ పార్టీలోకి వెళ్తాడో తెలియదని ఎద్దేవా చేశాడు.మీరు ఏ పార్టీలో ఉన్నారని విలేకరి అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని సమాధానం ఇచ్చారు. అభివృద్ధి పనులపై చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి, జంగీర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రవీందర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, శంకర్పల్లి పిఎసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణ అంటే పరిశ్రమ కాదు సేవ

**-ఏహెచ్ పిఐ లీడర్‌షిప్ సమ్మిట్-25లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**
**-విజనరీ హెల్త్‌కేర్ సీఈఓగా 'వరుణ్ ఖన్నా'కు సత్కారం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** : ఆరోగ్య సంరక్షణ అంటే పరిశ్రమ కాదు సేవ అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. హై-టెక్ హెల్త్‌కేర్ యుగంలో నాయకత్వం అనే అంశంపై నగరంలో జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు 3వ అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ ఇండియా(ఎహెచ్ పిఐ) లీడర్‌షిప్ సమ్మిట్ శనివారం ముగిసింది. ఈ సదస్సులో ఆరోగ్యరంగం, విధానాలు, పరిశ్రమల నుంచి ప్రముఖులు పాల్గొని ప్రజలకే ముందు నాయకత్వం, ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తు కోసం వ్యూహాత్మక ప్రణాళికపై చర్చించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత ఆరోగ్య వ్యవస్థ బలపడాలంటే దార్శనిక నాయకత్వం కీలకం అని అన్నారు. గవర్నర్ చేతులమీదుగా అత్యంత ప్రతిష్టాత్మకమైన 'విజనరీ హెల్త్‌కేర్ సీఈఓ' అవార్డును క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా అందుకున్నారు.




ప్రసిద్ధ సర్జన్ డా.జి.భక్తవత్సం హెల్త్‌కేర్ లూమినరీ ఆఫ్ ఇండియా' అవార్డు అందుకున్నారు. డా.ఫలక్ష్మి మగ్రేకర్ 'ఎమర్జింగ్ నర్స్ లీడర్'గా సత్కరించారు. న్యూరో ఫిజిషియన్ డా.సర్వేష్ అగర్వాల్ ను 'ఎమర్జింగ్ హెల్త్‌కేర్ లీడర్'గా గుర్తించారు. ఈ సమ్మిట్‌ను ఏ హెచ్ పి ఐ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.అలెగ్జాండర్ థామస్, జాతీయ అధ్యక్షుడు డా.ఎం.ఐ. సహదుల్లా, హెల్త్ పాలసీ కమిటీ చైర్మన్ విశాల్ బాలి, డైరెక్టర్ జనరల్ డా.గిర్ధర్ జె.గ్యాని నేతృత్వంలో నిర్వహించారు.

# ప్రభుత్వం జిఓ నెం.68ను వెంటనే రద్దు చేయాలి

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు డిమాండ్**

**-తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు మద్దతు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** : జిఓ నెం.68ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు డిమాండ్ చేసారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సమావేశానికి రామచందర్ రావు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని అంగీకరించి, దాని మేనిఫెస్టోలో స్పష్టమైన హామీని చేర్చిందన్నారు. కాని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తమకు ఇష్టమైన 3 ఏజెన్సీలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేందుకు దోహద పడ్డాయని విమర్శించారు. జిహెచ్ఎంసి పరిమితుల్లో 208 హెూర్డింగ్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయని, 2020 లో ప్రజా భద్రత కింద అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం జివో నెం.68ను ప్రవేశపెట్టిందన్నారు. వాటి కార్యకలాపాలను సమర్ధవంతంగా రద్దు చేసి, జిహెచ్ఎంసి ప్రాంతం నుండి చిన్న ఏజెన్సీలను బహిష్కరించిందని తెలిపారు. ఈ చర్య మూడు ప్రధాన ఏజెన్సీలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చడం, ఏకస్వామ్య నిర్మాణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని దుయ్యబట్టారు. చిన్న హెూర్డింగ్ ఏజెన్సీలు పనిచేస్తూనే ఉన్న ఇతర మునిసిపల్ కార్పొరేషన్లలో కూడా ప్రభుత్వం వాటి హెూర్డింగ్‌లను తొలగించడానికి జోక్యం చేసుకుంటోందని, తద్వారా వారి జీవనోపాధిని దెబ్బతస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించడంలో విఫలమైతే బిజెపి ప్రభావిత సంస్థలతో కలిసి నిలబడి నిరసన ఉద్యమాలను తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు. ఉన్నత విద్యను పూర్తి చేసిన తర్వాత నిరుద్యోగ యువత జీవనోపాధి కోసం ఏజెన్సీలను ప్రారంభించారని, జీవో 68 కారణంగా దాదాపు 50 వేల కుటుంబాలు తమ ఆదాయాన్ని కోల్పోయి వీధిన పడ్డారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి జరుగుతున్న అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వం అనుకూలంగా ఉన్న ఏజెన్సీలు బాధ్యత వహిస్తాయా? అని ప్రశ్నించారు.

# పింఛన్లు పెంచే వరకు కదిలేది లేదు వదిలేది లేదు

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**పింఛన్ల పెంపుకై గ్రామపంచాయతీల ముట్టడి**

**22 నెలలైనా పింఛన్లు పెంచకపోవడం విడ్డూరం**

**పింఛన్లు పెంచే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదు**

**అక్టోబర్ 6 నుంచి నవంబర్ 6 వరకు నిరవధిక దీక్షలు**



**యాచారం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** వికలాంగులు, వృద్ధులు, వితంతువ ులు, ఒంటరి మహిళల పింఛన్లు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం వల్లే పెరిగాయని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. పింఛన్ల పెంపు, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో పింఛన్దారులంతా నందివనపర్తి, మాల్ గ్రామపంచాయతీలను ముట్టడించి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ ప్రవీణ్ కు వినతి అందజేశారు. అనంతరం జంగయ్య మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని నేటికి 22 నెలలు అవుతున్నా పింఛన్లు పెంచకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పింఛన్లు పెంచి ప్రతినెల 1న పింఛన్లు ఇస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి మాత్రం పింఛన్దారులను విస్మరించడం ఎంతవరకు సమంజసం అని గుర్తు చేశారు. పింఛన్లు పెంచే వరకు కదిలేది లేదు వదిలేది లేదన్న నినాదంతో అక్టోబర్ 6 నుండి నవంబర్ 6 వరకు ప్రతి మండల కార్యాలయాల ముందు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నెల రోజులపాటు నిరవధిక దీక్షలు చేపడతామని అప్పటికి స్పందించకపోతే త్వరలోనే లక్షలాది మంది పింఛన్దారులతో చలో హైదరాబాద్ వికలాంగుల గర్జన నిర్వహించి పింఛన్ల పెంపు సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముట్టడిలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమాజం గుర్తించేలా ఎదగాలి

**- సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ**

**- సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మానవత విలువలపై సదస్సు**





**చేవెళ్ల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**విద్యార్థులు సమాజం గుర్తించేలా గర్వించే స్థాయిలో ఎదగాలని సిబిఐ జాయిన్ డైరెక్టర్ శ్రీ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కే జి ఆర్ గార్డెన్లో సత్యసాయి సేవా సంస్థలు రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మానవత విలువలపై కళాశాల విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు అందరూ తమ కోసం కాకుండా దేశం కోసం ధర్మం కోసం కన్న తల్లిదండ్రుల కోసం సమాజంలో ఉన్నతమైన విలువలను పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. దేశం మనకేమిచ్చింది అనకుండా మనం దేశానికి ఏమి ఇచ్చామొ ఆలోచించాలని ఉద్బోధించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రులు సమాజం గర్వించే స్థాయికి ఎదగాలని సూచించారు.ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేటర్ మల్లేష్ మాట్లాడుతూ... పాప బీతి సంగనీతి దైవప్రీతి ఈ మూడు విషయాలపై విద్యార్థులు ఫోకస్ చేయాలన్నారు. మనకు నిజమైన హీరోలు సినిమా వాళ్ళు కాదని దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికులు అహర్నిశలు తమ కోసం పాటుపడుతున్న తల్లిదండ్రులు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులు నిజమైన హీరోలని అన్నారు.ప్రముఖ మోటివేటర్ సైకాలజిస్ట్ శ్రీ గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆలోచించి అడుగులు వేయాలని ఒక చిన్న తప్పు జరిగిన జీవితంలో సరిదిద్దుకోలేని పొరపాటు అవుతుందని తెలిపారు. ఆడుతూ పాడుతు చదువుకుంటూ భవిష్యత్తులో దేశం కోసం నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు.నార్కోటిక్ విభాగం ఎస్పీ కృష్ణమూర్తి మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా దూరంగా ఉంటూ తమను తాము ఉన్నతమైన వ్యక్తులుగా రూపొందాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవాలని నీతో పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థల తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ రేగళ్ల అనిల్ కుమార్, స్టేట్ విద్య విభాగం కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు యాదగిరిరావు గోపాల చారి వివేకనంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ నాగిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి సమతా రెడ్డి సత్యసాయి సేవా సంస్థల సభ్యులు వివేకానంద కళాశాల చైతన్య కళాశాల ప్రభుత్వ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతి చదువుతున్న బాలిక మృతి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** కిరాణం షాప్ కు వెళ్తూ పొరపాటున ఓ బాలిక అనుకోకుండా పది రూపాయల కాయిన్ గొంతులో వేసుకొని ప్రాణాలను కోల్పోయిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన జ్యోతి, శేఖర్ దంపతులు వృత్తిరీత్యా కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.వారికి ఇద్దరు మగ పిల్లలు,ఒక ఆడపిల్ల సంతానం,ఈ క్రమంలో గురువారం తమ కూతురు నిహారిక(11) ఇంటి వద్ద ఆడుకుంటూ పొరపాటున పది రూపాయల కాయిన్ గొంతులో వేసుకుంది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు చికిత్స కోసం సదరు బాలికను పోచంపల్లి మండల కేంద్రంలోని ఒక ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తీసుకు వెళ్ళమని సూచించడం జరిగింది.దీంతో వెంటనే వారు బాలికను వనస్థలిపురం హుడా సాయి నగర్ కమాన్ వద్ద గల తన్వి హాస్పటల్లో బాలికను చేర్పించగా చికిత్స చేసి పది రూపాయల కాయిన్ ను బయటకు తీయడం జరిగింది. మనసుటి రోజు శుక్రవారం ఉదయం బాలికను డిశ్చార్జ్ చేయడంతో వారు తమ గ్రామానికి వెళ్ళిపోయారు. తమ ఇంట్లో పడుకున్న బాలికను ఉదయం నిద్ర లేపడానికి ప్రయత్నించగా లేవలేదు,దీంతో అమ్మాయి తల్లిదండ్రులు పోచంపల్లిలోని హాస్పటల్ కు తీసుకువెళ్లగా మీరు ఏ ఆస్పత్రిలో చికిత్స చేయించారో అక్కడికి వెళ్ళమని తెలుపగా తిరిగి వారు వనస్థలిపురం హాస్పిటల్ కు వస్తుండగా దారిలోనే బాలిక మృతి చెందినట్లుగా వారు తెలిపారు.తమ కూతురు మృతికి తన్వి హాస్పటల్ యాజమాన్యం కారణమంటూ వారు ఆరోపించారు.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**- బతుకమ్మలతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినిలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):**చేవెళ్లలో వివిధ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ సాయి చైతన్య, నవ చైతన్య, శ్రీ సత్య సాయి గ్రామర్ స్కూల్, సాంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి విద్యార్థినిలు బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ వేడుకలలో విద్యార్థినిలు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో దుర్గామాత ఆగమనం



**చేవెళ్ల సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం చేవెళ్లలో దుర్గామాత అమ్మవారు ఆగమన కార్యక్రమాన్ని ఎంబిఆర్ కన్వెన్షన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలో రచ్చబండ వద్ద అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పి తొమ్మిది రోజులు అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టిఎల్ఎం మేళా కు ఎంపికైన ఉపాధ్యాయుని సన్మానించిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కె రాఘవేందర్



**దోమ సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి ) :** వికారాబాద్ జిల్లా లో నిర్వహించిన టిఎల్ఎం మేళా లో మోత్కూర్ ఎంపిపిఎస్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు పాండురంగా చారి ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర టిఎల్ఎం మేళా కు ఎంపికైన సంధర్భంగా మోత్కూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కె రాఘవేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు పాండురంగా చారి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు, ఉపాధ్యాయ బృందం,విధ్యార్థులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కొత్తూరు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించిన: వివిధ ఉపాధ్యాయ సంఘాలు



**బొంరాస్ పెట్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** జిల్లా స్థాయి టి.ఎల్. మేళాలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన కొత్తూరు.పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా మండల విద్యాధికారి సహచర సంఘ నాయకులు మాట్లాడుతూ మండలానికి జిల్లా స్థాయి అవార్డు రావడం అభినందనీయమని, మండల ఉపాధ్యాయులు అన్ని రంగాలలో ముందుకు ప్రయాణించడం శుభ పరిమాణం అన్నారు. విద్యాభివృద్ధి కార్యక్రమాలతోపాటు విద్యా వికాసం, విద్యా చైతన్యం, కార్యక్రమాల్లో బొంరాస్ పెట్ మండలను ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని అన్నారు.పాఠశాలల్లో అనేకమైన చైతన్య కార్యక్రమాలను చేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులు అభినందనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల విద్యాధికారి ఎన్ హరిలాల్ యుటిఎఫ్ నాయకులు గౌరారం గోపాల్ పిఆర్టియు నాయకులు అనిల్ కుమార్ తపస్ సంఘం నాయకులు భాకారం చంద్రశేఖర్ మల్లేష్ శివరాజ్ అలిముద్దీన్,రూప సంఘం సభ్యులు లక్ష్మి నరేందర్ గౌడ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోడంగల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**కొడంగల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్ :** నవ తెలంగాణ కోడంగల్ : కొడంగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రాంరెడ్డి హాజరయ్యారు, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ రామిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదువుతూ కళాశాలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు,జిల్లాలోనే కొడంగల్ కళాశాలను ప్రథమ స్థానంలో నిలబడేలా కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

**-రిమాండ్ కు తరలింపు**



**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :-** ప్రభుత్వ నిషేధిత గంజాయిని కలిగి ఉన్న ఓ వ్యక్తిని కరణ్ కోట్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిం చినట్లు కరణ్ కోట్ ఎస్సై వినోద్ ఒక్కప్రకటలో వెల్లడించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన ఎండీ ముస్తాకిన్ అనే వ్యక్తి 130 గ్రాముల గంజాయిని కల్గి ఉండి కరణ్ కోట్ రోడ్డు మార్గంలోని గోపన్‌పల్లి సమీపంలో వెళు తుండగా నమ్మదగిన సమాచారం మేరకు అట్టి వ్యక్తిని పోలీసులు సోదా చేయగా అట్టి వ్యక్తి వద్ద 130 గ్రాముల గంజాయి పొట్లాలు గుర్తించిన పోలీసులు అట్టి వ్యక్తిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వివరిం చారు. ఎస్సై వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయించిన కలిగి ఉన్న కూడ చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఎవరైనా అనుమానాస్పందంగా ఉన్న మత్తు పదార్థాలు ఏ రూపంలో విక్రయించినా కూడా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన

**- బాలికలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు**

**- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు**



**బొంరాస్ పేట్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:** బొంరాస్ పెట్ మండల పరిధిలోని ఏర్పుమల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు అలాగే కళాబృందం ఇంచార్జీ అశోక్, గ్రామ పెద్దలు తోపాటు పోలీసు సిబ్బంది సమక్షంలో విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు, 1930, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం-181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, స్థానిక కాంగ్రెస్ నాయకులు అంజిల్ రెడ్డి విద్యార్థినిలుతోపాటు షీటీం సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ

**-పాఠశాలలో బతుకమ్మ సంబరాలు**

**-ఆడపడుచులకు ఆనందాన్ని ఇచ్చేది బతుకమ్మ ఉత్సవాలు**

**-స్థానిక ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్**



**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు, అమ్మ ఆదర్శ కమిటీ సమక్షంలో పాఠశాల విద్యార్థులకు జొన్నల శివ జ్యోతి చేతుల మీదుగా దుస్తులను(టీ షర్ట్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగమ్మ, పలువురు ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతుల రూపంలో దుస్తులను (టీ ష ర్ట్స్ )అందజేయడం సంతోషకరమని పలువురు అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు జొన్నల వినోద్ కుమార్ ప్రతి ఏటా తన జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతుల రూపంలో ఇచ్చే విధంగానే ఈ ఏడాదిలో కూడ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు(టీ షర్ట్)లను అందజేశామని చెప్పారు. తాను ఉద్యోగరీత్యా విధులు నిర్వహిస్తున్న పాఠశాలలో విద్యార్థుల కు దుస్తులు అందజేయడం ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అంతే కాకుండా దసరా పండుగ సందర్భంగా నిర్వహించే నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ సంబరాలు విద్యార్థులు ఉపాధ్యాయులతో జరుపుకోవడం సంతోష కరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సాయిలు, ప్రదీప్ రెడ్డి,గోపాల్,విఓఏ భాగ్య,బాలమణి,స్థానిక ఉపాధ్యా యులు శారదా, శ్వేతా, వజ్రమాల, అంగన్వాడీ టీచర్ కృష్ణ వేణి, తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు :

**కొడంగల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్ :**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో నేడు బతుకమ్మ పండుగను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, కళాశాల సాంస్కృతిక విభాగం మరియు ఎన్. ఎస్. ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ప్రజల బతుకు పండుగ మరియు ఆత్మ గౌరవం అని పేర్కొన్నారు.బతుకమ్మ పూల పండగ తెలంగాణ సంస్కృతిని, స్త్రీశక్తిని, ప్రకృతి పట్ల మన భక్తిని ప్రతిబింబిస్తుందని, ఇది ప్రకృతితో సమైక్యతకు, తెలంగాణ ప్రజల ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు.బతుకమ్మ పండుగకు ఉపయోగించే తీరొక్క పూలు తెలంగాణలో గల పుష్ప వైవిధ్యాన్ని తెలియజేస్తాయని,గునుగు, గుమ్మడి, బంతి, చేమంతి, తంగేడు వంటి పూలు తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని, ఇటువంటి పండుగలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, సాంస్కృతిక చైతన్యాన్ని, పర్యావరణం పట్ల అవగాహనను సామాజిక ఐక్యతను పెంపొదిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి వలయ నృత్యాలు మరియు బతుకమ్మ పాటలతో భక్తితో పూజించారు.అనంతరం కళాశాల ఆవరణలో గల కొలనులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ తయారీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై తెలంగాణ సంస్కృతిని ఇనుమడింప జేశారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ.క్యూ. ఎ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ యం. హరిప్రియ, సాంస్కృతిక విభాగం కన్వీనర్ కె. అన్నపూర్ణ, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ఇ. సోమ్లా, ఆర్. శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# లారీ పార్కింగ్ తరలింపుతో రోడ్లపైనే వాహనాలు

## -ఇరుకుగా మారిన రోడ్లు ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు
## -రోడ్డుకు ఇరువైపుల నిర్మించిన డ్రైనేజ్ ధ్వంసం!
## -పట్టించుకోనేది ఎవరు అంటూ ప్రశ్నలు ?



**తాండూరు సెప్టెంబర్ 20ప్రజా జ్యోతి:-** తాండూరు పట్టణంలో విశాలవంతమైన రోడ్లు ఉండటంతో రోడ్లకు ఇరువైపులా భారీ వాహనాలను నిలుపుతున్నప్పటికీ పట్టించుకునే వారు ఎవరంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రధాన రహదారిపై భారీ వాహనాలు యథేచ్ఛగా పార్కింగ్ చేసిన కూడ ఎవరికి పట్టనట్లు ఎవరంతటే వారు చూస్తూ ఊరుకుంటున్న సన్నివేశాలు కనిపిస్తున్నాయి. ఆ రోడ్డు మార్గంలో కొద్దిపాటి మోరాయింపుతో ఒక్క వాహనం నిలిచిపోతే చాలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో ఎమర్జెన్సీ వాహన దారురులు సైతం రాకపోకలు సాగించేంద ుకు ఇబ్బందులకు గురవుతున్నారు. రోజుల తరబడి కూడ ఈ రహదారుల్లో ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేసినట్లు కూడా కనిపిస్తాయి. అదేవిదంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఇతర వాహనదారులు ఈ రోడ్డు గుండా వెళ్లాలంటేనే నరక యాతన పడుతున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఉండటం అలాగే సినిమా థియేటర్ కూడా ఉన్న కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హైదరాబాద్ ప్రధాన రహదారికి లింక్ రోడ్డు కావడంతో తాండూరు పట్టణం నుండి కాక ఎటువైపునుండే వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇక్కడ భారీ లారీలను అక్రమంగా పార్కింగ్ చేస్తున్న ఎవరు కూడా పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. తాండూరు నియోజకవర్గంలో అత్యధికంగా పరిశ్రమలు ఉండటంతో భారీ వాహనాలు వందల సంఖ్యలో అనేక ముడి సరకుతో నిత్యం రాకపోకలు సాగుతాయి. ఇష్టానుసారంగా రోడ్లపై పార్కింగ్ చేయడంవలన సుమారుగా 20 కాలనీలకు చెందిన ప్రజలు ఇతరత్రా అవసరాల కోసం, రాకపోకలు సాగిస్తున్న క్రమంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెబుతున్నారు. రోడ్లకు ఇరువైపులా భారీ వాహనాలు నిలవడంతో రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన డ్రైనేజ్ కాలువ రోజు రోజుకు ధ్వంసం అవుతుంది. రోడ్డుకు ఇరువైపులా లారీలు, జెసిబిలు పార్కు చేయడంతో డ్రైనేజ్ వ్యవస్థ ధ్వంసం కావడంతో వరద నీళ్లు సైతం రోడ్లపైకి వస్తున్నాయి. అలాగే డ్రైనేజీ లోని మురుగు నీళ్లు ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి ప్రజలు దుర్వాసన వెదజల్లుతుంది.అయితే దీనికి కారణం యథేచ్ఛగా లారీలు పార్కింగ్ చేయడంతో ప్రజా ధనంతో నిర్మించిన డ్రైనేజీ కాలువ ధ్వంసమై ప్రజాధనం వృధా అయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# సమాచార హక్కు చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలి

## - రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి చంద్రశేఖర్ రెడ్డి







వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి): సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశము హాలు నందు సమాచార హక్కు చట్టం-2005 పై పిఐఓ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మెహసిన పర్వీన్, వైష్ణవి మేర్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ రెడ్డి,, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో 137 సమాచార హక్కు చట్టం ద్వారా తక్కువ దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, ఇదే విధంగా కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 17000 దరఖాస్తులను పరిష్కరించి జిరో గా చేయాలనే ఉద్దేశ్యం తో జిల్లాలో పర్యటిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 1 లక్ష 50 వేల మంది రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడుగుతున్నారని తెలిపారు. దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీ లేదా నేరుగా చూడడం ద్వారా పొందవచ్చుని, తెల్ల రేషన్ కార్డ్ దారుడు ఉచితంగా సమాచారాన్ని పొందగలరని, ఇతరులు 10 రూపాయల కోర్ట్ ఫీ ద్వారా సమాచారాని చెల్లించి సమాచారం పొందవచ్చుని అన్నారు. 4(1 బి) ప్రకారం పౌర సేవలు ఏ సమయంలో అందించాలి, అధికారుల వివరాలను తెలిపే సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా సమాచారాన్ని చట్టం ద్వారా పొందే హక్కు కలిగి ఉందని, వెబ్ సైట్ లో చట్టానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉంటుందని. 6(1) క్రింద దరఖాస్తు దారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పి ఐ ఓ, ఏ పి ఐ ఓ లు దరఖాస్తులు స్వీకరించి సమాచారం అందించాలని, పబ్లిక్ అడిగిన సంచారం అందించాలని, తెల్ల రేషన్ కార్డు గ్రామ సమాచారం అడిగి నప్పుడు సున్నా, మండల సమాచారం అడిగినప్పుడు 5 రూపాయలు చెల్లించ వచ్చని తెలిపారు. ఆర్టిఐ చట్టం పై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు , బాధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. పిఐఓ ఇచ్చిన సమాచారం సంతృప్తి చెందని పక్షంలో ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సంప్రదించేలా అవగాహన కల్పించాలని కోరారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారతదేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం సంబంధించి జిల్లా లో పెండింగ్ ఉన్న137 కేసులను కమిషన్ సభ్యులు జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో పరిశీలించి పరిష్కరించారు. ముందుగా కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రధాన కమీషనర్లు పోలీస్ గౌరవ వందనము స్వీకరించి, తదనంతరము మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సమావేశంలో పి ఐ ఓ లు , ఏపి ఐ ఓ లు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, తహసిల్దార్లు , పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలోఘనంగా బతుకమ్మ సంబరాలు





**బషీరాబాద్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాలు శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. జీవన్గి జడ్.పి.హెచ్.ఎస్,కొర్విచెడ్ ఎంపీపీ ఎస్, కుపన్ కొట్ ప్రైమరీ, దామర్ చెడ్ స్కూల్, బ్రిలియంట్ స్కూల్, పలు పాఠశాలను బంతిపూలు, తంగేడు పువ్వులు, ఎన్నో రకాల పూలతో బతుకమ్మను తయారుచేసి మధ్యలో పెట్టి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలతో విద్యార్థులు కోలాటంతో సంస్కృతి ఆటలు ఆడి సంతోషంతో బతుకమ్మను గంగమ్మ ఒడిలో వదలడం జరిగింది విద్యార్థులు ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవన్గి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్స్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మెడికల్ కళాశాలలో సీనియర్ రెసిడెంట్లు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

## - కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దీన్ దయాల్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):** వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల లో సీనియర్ రెసిడెంట్లకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల అదనపు డి.ఎమ్.ఇ, ప్రిన్సిపాల్ డాక్టర్ దీన్ దయాళ్ బంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 వ తేదీన ఉదయ%శీ% 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు నేరుగ సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ నకలు కాపీలతో హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు. వివిధ విభాగాలలో (28) సీనియర్ రెసిడెంట్ల పోస్టులకు సంబ https://gmcvikarabad.ac.in% వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. పైన తెలిపిన ఉద్యోగాలకు గౌరవ వేతనం కి%శీ%ద చెల్లించబడుతు%శీ%దని ఆ ప్రకటన లో తెలిపారు.

# డ్వాక్రా మహిళలకు 100 శాతం బ్యాంకు రుణాలు ఇప్పించాలి

## -వికలాంగులు,వృదులు కిషోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలి-డి ఆర్ డి ఓ శ్రీనివాస్



**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి:-** డ్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా 100 శాతం ఋణ సదుపాయం కల్పించాలని ఐకెపి ఏపిఎంలను ఆదేశించారు . శనివారం రోజు తాండూరు మండల పరిషత్ ఆవరణలోని సమావేశ మందిరంలో కొడంగల్ తాండూరు క్లస్టర్ ల లకు చెందిన సీసీలతో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలకు చెందిన డ్వాక్రా సంఘాలకు తప్పకుండ 100 శాతం మేరకు బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయం కల్పించడంతోపాటు మహిళలకు ఉపాధి అవకాశాలు చూయించాలన్నారు. అంతేకాకుండా డ్వాక్రా సంఘాలతో మైక్రో ఎంటర్ ప్రైజెస్ ఎన్ ఆర్ ఎల్ యం రుణాలు సంఘ సభ్యలకు ఇప్పించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో విధులు నిర్వహించే సీసీల పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో తాండూర్ ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, ఏపీఎం లు బాలయ్య, వెంకన్న, ఐకెపి క్లస్టర్ కోఆర్డినేటర్స్ తదితరులు ఉన్నారు.

# సిమెంట్ ట్యాంకర్ లారీ బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు,





**ధారూర్ సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి )**తాండూరు హైదరాబాద్ బీజాపూర్ ప్రధాన రహదారి అయిన గట్టే పల్లి గ్రామ సమీపంలో సిమెంట్ ట్యాంకర్ లారీ బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే పెద్దేముల్ మండల్ రుక్మాపూర్ గ్రామానికిచెందిన ద్విచక్ర వాహనదారుడు అయినా బానుప్రసాద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే సమీపంలో ఉన్న ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేసి కేసు నమోదు చేశారు.

# పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు,



**ధారూర్ సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి)**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో ధారూర్ గ్రామ పంచాయతీ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000 వృద్ధుల ఒంటరి మహిళలకు బీడీ నేత కార్మికులకు గీత కార్మికుల 4000 ఇస్తానని చెప్పడం జరిగిందని వెంటనే పెన్షన్లు పెంచాలని అలాగే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులుభాస్కర్,మండల నాయకులు జోగు లక్ష్మయ్య మాదిగ,పెన్షన్ దారులు అనంతయ్య, రాములు,మంగలి బాలమ్మ, చాకలి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అంబరానంటిన బతుకమ్మ సంబరాలు,



**ధారూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ...తల్లిదండ్రులుగా మీరు ఉపాధ్యాయులుగా మేము కలిసి మాట్లాడితేనే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ....దసరా పండుగను మంచిగా జరుపుకోవాలని,ఈ సెలవుల్లో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, వాగులు,వంకల దగ్గరకు పోనియ్యకుండా ముఖ్యంగా సీత ఫలాలకోసం పిల్లలు వెళ్లుతారు. కావున తల్లిదండ్రులుగా మీరు జాగ్రత్తగా ఉండమని చెప్పండని,పండగకోసం ఊర్లకు వెళ్లినప్పుడు, వస్తున్నప్పుడు నిదానంగా వెళ్లాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగా రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయులు అశోక్, యాదమ్మ,అరుణ,శాంతమ్మ, అరుణ,రాజేష్ అంగన్వాడీ టీచర్లు,గ్రామ మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలను అంగ రంగవైభోగంగా జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థినిలు రంగురంగుల పూలతో ఎంగిలి బతుకమ్మ,అటుకుల బతుకమ్మ,ముద్ద పప్పు బతుకమ్మ,నానే బియ్యం బతుకమ్మ,అట్ల బతుకమ్మ లను ఎంతో భక్తి శ్రద్ధలతో తయ్యారు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు అందరు చిన్నపెద్ద తేడా లేకుండా ఘనంగా నిర్వహించారు. అనంతరం రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రభు లింగం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ యాదమ్మ,వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ సేల్ లాల్ మహ్మద్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేశం,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రూమ్మ వెంకటేశం,సీనియర్ ఉపాధ్యాయులు కుమ్మరి వీరేశం,మాజీ తాజా వార్డు మెంబర్ రమేష్,అంగన్వాడి టీచర్లు చంద్రకళ,జగదీశ్వరి, భాగ్యలక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు అఖిల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# యూత్ డిక్లరేషన్ ఒక మోసం: మెతుకు ఆనంద్




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ఎన్నికల ముందు చెప్పిన యూత్ డిక్లరేషన్ ఒక మోసమని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర యువతకు మాయ మాటలు చెప్పి, రెచ్చగొట్టి, ధర్నాలు చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా గద్దెనెక్కాక వారిని గాలికి వదిలేసిందని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు దేవుడెరుగు కనీసం వారు నిర్వహించిన పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించకుండా ఎన్నో అవకతవకలు చేసి యువత, నిరుద్యోగుల జీవితాలతో దుర్మార్గంగా ఆడుకుంటున్నదన్నారు. కాంగ్రెస్ వస్తే యువత బతుకులు మారుతాయని పొరపాటు పడ్డారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మొండిగా యూత్ డిక్లరేషన్ ఒక మోసం: మెతుకు ఆనంద్ వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ఎన్నికల ముందు చెప్పిన యూత్ డిక్లరేషన్ ఒక మోసమని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర యువతకు మాయ మాటలు చెప్పి, రెచ్చగొట్టి, ధర్నాలు చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా గద్దెనెక్కాక వారిని గాలికి వదిలేసిందని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు దేవుడెరుగు కనీసం వారు నిర్వహించిన పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించకుండా ఎన్నో అవకతవకలు చేసి యువత, నిరుద్యోగుల జీవితాలతో దుర్మార్గంగా ఆడుకుంటున్నదన్నారు. కాంగ్రెస్ వస్తే యువత బతుకులు మారుతాయని పొరపాటు పడ్డారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మొండిగా వ్యవహరిస్తూ యువకులు, నిరుద్యోగుల విషయంలో తప్పుల మీద తప్పులు చేస్తోందని అన్నారు.ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా ప్రశ్నించొద్దు అన్నట్టు నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని నిరుద్యోగులపై లాఠీలను ప్రయోగించి రక్తాన్ని కండ్ల చూసిందని తెలిపారు. రేవంత్ చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి రాజీవ్ యువ వికాసం పథకానికి లక్షల మంది తెలంగాణ యువత నమోదు చేసుకున్నారు. కానీ ఈ పథకం కూడా మిగతా హామిల వలె మోసం అని తెలిసింది. యువ వికాసం పథకం చివరకు వికసించకుండానే పోయింది.కాంగ్రెస్ చేస్తున్న ఇలాంటి మోసపూరిత కుట్రలను యువకులు గమనిస్తూనే ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు సిద్ధాంగ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డిలి, ధ్యక్షులు పాల్గొన్నారు అన్నారు. ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా ప్రశ్నించొద్దు అన్నట్టు నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని నిరుద్యోగులపై లాఠీలను ప్రయోగించి రక్తాన్ని కండ్ల చూసిందని తెలిపారు. రేవంత్ చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి రాజీవ్ యువ వికాసం పథకానికి లక్షల మంది తెలంగాణ యువత నమోదు చేసుకున్నారు. కానీ ఈ పథకం కూడా మిగతా హామిల వలె మోసం అని తెలిసింది. యువ వికాసం పథకం చివరకు వికసించకుండానే పోయింది. కాంగ్రెస్ చేస్తున్న ఇలాంటి మోసపూరిత కుట్రలను యువకులు గమనిస్తూనే ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు సిద్ధాంగ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డిలి, ధ్యక్షులు పాల్గొన్నారు

